## శ్రీవారి సేవకులుగా వైద్య నిపుణులు

ప్రపంచం నలుచెరగులా తిరుమల శ్రీవారి ఆధ్యాత్మిక వైభవాన్ని చాటేలా కార్యక్రమాలు చేపట్టాలని, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్యాత్మికత, అన్నదానం, విద్య, వైద్యానికి చిరునామాగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. గురువారం సచివాలయంలో దేవాదాయశాఖ, టీటీడీపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక






సూర్యాపేట | శుక్రవారం | 28-11-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:305 | పేజీలు: 4 | వెల: రూ.1/-




### దేశవ్యాప్తంగా 2 కోట్లకు పైగా
## ఆధార్ కార్డుల రద్దు

- మరణించిన వారి ఆధార్ నంబర్లను రద్దు చేస్తున్నట్లు తెలిపిన యూఐడీఏఐ
- ఆధార్ వివరాల దుర్వినియోగాన్ని అరికట్టేందుకే ఈ చర్యలు

న్యూఢిల్లీ,నవంబర్27,(నిజం చెప్తుతాం)
దేశవ్యాప్తంగా మరణించిన వ్యక్తులకు సంబంధించిన 2 కోట్లకు పైగా ఆధార్ నంబర్లను రద్దు (డీయాక్టివేట్) చేసినట్లు భారతీయ విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) బుధవారం వెల్లడించింది. ఆధార్ డేటాను ప్రక్షాళన చేయడంతో పాటు, వివరాల దుర్వినియోగాన్ని అరికట్టే లక్ష్యంతో ఈ చర్యలు చేపట్టినట్లు స్పష్టం చేసింది.గత ఏడాది జనవరి నుంచే జాతీయ సమాచార ప్రక్షాళన ప్రక్రియలో భాగంగా ఈ డీయాక్టివేషన్ ప్రక్రియ కొనసాగుతోందని యూఐడీఏఐ తెలిపింది.



### ప్రపంచానికే ఆదర్శం
# మన యువత

### భారత జెన్-జెడ్ యువతపై ప్రధాని మోదీ ప్రశంసలు

- వారి ఆత్మవిశ్వాసం ప్రపంచానికే ఆదర్శమన్న ప్రధాని
- అంతరిక్ష రంగంలో 300కు పైగా స్టార్టప్‌ల ఏర్పాటు
- దేశంలో 1.5 లక్షల స్టార్టప్‌లతో మూడో అతిపెద్ద వ్యవస్థగా భారత్
- యాప్‌ల నుంచి డీప్-టెక్ వైపు యువత అడుగులు
- వారి వల్లే స్టార్టప్ విప్లవం సాధ్యమైంది: ప్రధాని మోదీ

న్యూఢిల్లీ,నవంబర్27,(నిజం చెప్తుతాం)
భారత యువత, ముఖ్యంగా జెన్–జెడ్ తరం వారి ఆత్మవిశ్వాసం, సామర్థ్యం ప్రపంచానికే ఆదర్శమని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. వారి సానుకూల దృక్పథం, సృజనాత్మకత ప్రపంచ యువతకు ఒక బెంచ్‌మార్క్‌ను నిర్దేశించగలవని ఆయన అన్నారు. గురువారం భారత అంతరిక్ష స్టార్టప్ 'స్కైరూట్'కు చెందిన ఇన్ఫినిటీ క్యాంపస్‌ను, సంస్థ తొలి ఆర్బిటల్ రాకెట్ 'విక్రమ్–%×%'ను వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఆవిష్కరించిన సందర్భంగా ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... "మన యువత, మన జెన్–జెడ్ ప్రతి రంగంలోని సవాళ్లకు పరిష్కారాలను అభివృద్ధి చేస్తున్నారు.వారి ఆత్మవిశ్వాసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న యువ ఆవిష్కర్తలకు స్ఫూర్తినిస్తుంది"

### తెలంగాణ 'గ్రూప్ 2'పై సింగిల్ బెంచ్ తీర్పును
## సస్పెండ్ చేసిన హైకోర్టు

- 2015 గ్రూప్ 2 ర్యాంకర్లకు ఊరట
- ఎంపికైన అభ్యర్థుల జాబితాను రద్దు చేసిన సింగిల్ బెంచ్
- తాజాగా సీజే ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు



హైదరాబాద్,నవంబర్27,(నిజం చెప్తుతాం)
తెలంగాణ గ్రూప్ 2 (2015) వివాదంపై సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును హైకోర్టు సస్పెండ్ చేసింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజే) నేతృత్వంలోని ధర్మాసనం గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తీర్పుతో గ్రూప్ 2 ర్యాంకర్లకు ఊరట లభించింది. 2015–16 లో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్–2 పరీక్షల్లో అవకతవకలు జరిగాయని ఆరోపణలు వెల్లువెత్తిన విషయం తెలిసిందే.

### దేవతల రాజధానిగా
## అమరావతిని తీర్చిదిద్దుతా

- వెంకటపాలెం శ్రీవారి ఆలయ విస్తరణ పనులకు సీఎం చంద్రబాబు శంకుస్థాపన
- రెండు దశల్లో రూ.260 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులు



అమరావతి,నవంబర్27,(నిజం చెప్తుతాం)
రాజధాని అమరావతిలోని వెంకటపాలెంలో కొలువైన శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయ విస్తరణ పనులకు సీఎం చంద్రబాబు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, నారాయణ, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, పలువురు ఎమ్మెల్యేలు, రైతులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



### హాంకాంగ్‌లో ఘోర
## అగ్నిప్రమాదం

- హాంకాంగ్‌లోని నివాస సముదాయంలో భారీ అగ్నిప్రమాదం
- ఘటనలో 44 మంది మృతి.. మరో 45 మందికి గాయాలు

నవంబర్27,(నిజం చెప్తుతాం)
హాంకాంగ్‌లోని తాయ్ పో ప్రాంతంలో ఉన్న వాంగ్ ఫుక్ కోర్ట్ నివాస సముదాయంలో బుధవారం ఘోర అగ్నిప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో కనీసం 44 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 45 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషయాన్ని హాంకాంగ్ పోలీసులు గురువారం మీడియా సమావేశంలో ధ్రువీకరించారు.

### ఐ-బొమ్మ కేసులో
## కీలక మలుపు

- ఐ-బొమ్మ నిర్వాహకుడు ఇమంది రవి మరోసారి పోలీసుల కస్టడీకి
- నేటి నుంచి మూడు రోజుల పాటు విచారించనున్న సైబర్ క్రైమ్ పోలీసులు




హైదరాబాద్,నవంబర్27,(నిజం చెప్తుతాం)
పైరసీ వెబ్‌సైట్ 'ఐ–బొమ్మ' కేసులో ప్రధాన నిందితుడైన ఇమంది రవిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు మరోసారి కస్టడీలోకి తీసుకున్నారు. ఇవాల్టి నుంచి మూడు రోజుల పాటు అతడిని విచారించనున్నారు. ఈ కేసులో మరింత లోతుగా దర్యాప్తు చేసేందుకు, ముఖ్యంగా అతడి బ్యాంకు ఖాతాలు, నెట్‌వర్క్‌కు సంబంధించిన పూర్తి సమాచారం రాబట్టేందుకు పోలీసులు ఈ నిర్ణయం తీసుకున్నారు.



### ఆన్‌లైన్ కంటెంట్‌పై బాధ్యత
## ఉండాల్సిందే


- ఆన్‌లైన్ కంటెంట్‌కు జవాబుదారీతనం తప్పనిసరి అన్న సుప్రీంకోర్టు
- సొంత ఛానల్ ఉందని బాధ్యతారాహిత్యంగా ఉండటం సరికాదని కీలక వ్యాఖ్యలు


సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేసే కంటెంట్‌కు ఎవరో ఒకరు తప్పనిసరిగా బాధ్యత వహించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సొంతంగా ఛానల్ ప్రారంభించినంత మాత్రాన ఎవరికీ జవాబుదారీగా ఉండననుకోవడం సరికాదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం అభిప్రాయపడింది.

### బంగాళాఖాతంలో
## 'దిట్వా' తుపాను

- శనివారం నాటికి దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరంపై ప్రభావం చూపే సూచన
- తమిళనాడులో భారీ నుంచి అతి భారీ వర్షాల హెచ్చరిక

అమరావతి,నవంబర్27,(నిజం చెప్తుతాం)
నైరుతి బంగాళాఖాతంలో, శ్రీలంక తీరానికి సమీపంలో ఏర్పడిన వాతావరణ వ్యవస్థ గురువారం తీవ్ర వాయుగుండంగా బలపడింది. ఇది గురువారం సాయంత్రానికి తుపానుగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ తుపానుకు 'దిట్వా' అని నామకరణం చేశారు.





### తొలిసారి 86,000 దాటిన
## సెన్సెక్స్

- భారత స్టాక్ మార్కెట్ల సరికొత్త చరిత్ర
- తొలిసారిగా 86,000 మార్కును దాటిన సెన్సెక్స్


న్యూఢిల్లీ,నవంబర్27,(నిజం చెప్తుతాం)
భారత స్టాక్ మార్కెట్లు సరికొత్త చరిత్ర సృష్టించాయి. గురువారం ట్రేడింగ్‌లో సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయులను నమోదు చేశాయి. సెన్సెక్స్ తొలిసారిగా 86,000 మార్కును దాటి 86,026.18 వద్ద కొత్త రికార్డు సృష్టించగా, నిఫ్టీ సైతం 26,306.95 వద్ద జీవనకాల గరిష్ఠాన్ని తాకింది.

### పవన్ కల్యాణ్‌వి
## తెలివితక్కువ మాటలు

- కోనసీమకు తెలంగాణ నేతల దిష్టి తగిలిందన్న పవన్ కల్యాణ్
- పవన్‌వి తెలివితక్కువ మాటలంటూ జగదీష్ రెడ్డి కౌంటర్
- మా దిష్టి కాదు, ఏపీ వాళ్ల దిష్టే హైదరాబాద్‌కు తగిలింది
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి



హైదరాబాద్,నవంబర్27,(నిజం చెప్తుతాం)
ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేసిన 'దిష్టి' వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల మధ్య రాజకీయ దుమారం రేపుతున్నాయి. కోనసీమ పచ్చదనానికి తెలంగాణ నేతల దిష్టి తగిలిందన్న పవన్ వ్యాఖ్యలపై తెలంగాణ మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పవన్‌వి తెలివితక్కువ మాటలని, మెదడుకు పనిచెప్పకుండా మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు."మా దిష్టి వాళ్లకు తగలడం కాదు, ఇన్నేళ్లుగా వాళ్ల దిష్టే మా తెలంగాణకు, హైదరాబాద్‌కు తగిలింది" అని జగదీశ్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ప్రతిరోజూ వందలాది మంది ఏపీ నుంచే హైదరాబాద్‌కు వస్తున్నారని, అలాంటప్పుడు తమ దిష్టి ఎలా తగులుతుందని ఆయన ప్రశ్నించారు.



### ముగిసిన కేసీఆర్ మాజీ ఓఎస్డీ
## సిట్ విచారణ

- ఫోన్ ట్యాపింగ్ కేసులో వేగం పెంచిన సిట్ అధికారులు
- మాజీ ఓఎస్‌డీ రాజశేఖర్ రెడ్డిని విచారించిన ప్రత్యేక దర్యాప్తు బృందం

హైదరాబాద్,నవంబర్27,(నిజం చెప్తుతాం)
తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు మళ్లీ వేగం పుంజుకుంది. ఈ కేసు విచారణలో భాగంగా ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) గురువారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యక్తిగత సహాయకుడిగా (ఓఎస్‌డీ) పనిచేసిన రాజశేఖర్ రెడ్డిని ప్రశ్నించింది.

# 3 విడతల్లో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు..జడ్పీ సీఈఓ నరేందర్

**- పంచాయతీ ఎన్నికల నిర్వహణపై పత్రిక సమావేశం నిర్వహించిన జడ్పీ సీఈఓ**



రామగుండం నవంబర్ 27,( నిజం న్యూస్)పెద్దపల్లి జిల్లాలో మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికల పకడ్బందీగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని జడ్పీ సీఈఓ నరేందర్ తెలిపారు. గురువారం జడ్పీ సీఈఓ నరేందర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పంచాయతీ ఎన్నికల నిర్వహణపై జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్యతో.. కలిసి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా..జడ్పీ సీఈఓ నరేందర్ మాట్లాడుతూ,పెద్దపల్లి జిల్లా పరిధిలో 263 గ్రామ పంచాయతీ సర్పంచ్,263 ఉప సర్పంచ్,2432 వార్డు సభ్యుల ఎన్నిక 3 విడతల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.మొదటి విడత డిసెంబర్ 11న 99 గ్రామాలు,896 వార్డులకు,రెండవ విడత డిసెంబర్ 14న 73 గ్రామాలు,684 వార్డులకు,మూడవ విడత డిసెంబర్ 17న 91 గ్రామాలు,852 వార్డులకు ఎన్నికల జరుగుతాయని అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్,కౌంటింగ్ ఒకే రోజు జరుగుతాయని,ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం 2 గంటల తర్వాత అక్కడే కౌంటింగ్ నిర్వహిస్తామని, కౌంటింగ్ ముగిసిన తర్వాత అదే రోజు వార్డు మెంబర్ల ద్వారా..ఉప సర్పంచ్ ఎన్నికలు జరుగుతుందని తెలిపారు.మొదటి విడత పంచాయతీలకు నవంబర్ 27న,రెండో విడత పంచాయతీలకు నవంబర్ 30న,మూడో విడత పంచాయతీలకు డిసెంబర్ 3న నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని అన్నారు.నోటిఫికేషన్ విడుదల చేసిన రోజు నుంచి 3 రోజుల పాటు, నామినేషన్లకు,తర్వాతి రోజు నామినేషన్ల పరిశీలన,చెల్లుబాటైన నామినేషన్ల ప్రకటన ఉంటుందని,తర్వాత జాబితా పై అప్పీల్స్ స్వీకరించి వాటిని పరిష్కరిస్తామని అన్నారు.నామినేషన్ల ఉపసంహరణ మొదటి విడత పంచాయతీలకు డిసెంబర్ 3,రెండో విడత పంచాయతీలకు డిసెంబర్ 6,మూడో విడత పంచాయతీలో డిసెంబర్ 9 మధ్యాహ్నం 3 గంటల వరకు సమయం ఉంటుందని,అదే రోజున పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన వెంటనే జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని,పంచాయతీ ఎన్నికలు ముగిసే వరకు ఎంసిసి కోడ్ ఉంటుందని తెలిపారు.ఎన్నికల ప్రచార ఖర్చులను నమోదు చేసేందుకు ధరల లిస్టు సిద్ధం చేశామని అన్నారు. ఎన్నికల ప్రచారంలో వీడియోలు వినియోగించాలంటే ముందుగా ఎం.సి.ఎం.సి అనుమతి తీసుకోవాలని అన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు,అభ్యర్థులు, జర్నలిస్టులు, పాత్రికేయులు,వివిధ వర్గాల ప్రజలు తమ సంపూర్ణ సహకారం అందించాలని జడ్పీ సీఈఓ కోరారు.ఈ సమావేశంలో.. సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హక్కులు బాధ్యతలు రెండు నేత్రాలుగా అంకితభావంతో ఉపాధ్యాయులు పనిచేయాలి,

**- యు టి ఎఫ్, కమిటీలో సుందర్ కుమార్ ప్రసంగం.**



గార్ల, నవంబర్ 27, నిజం న్యూస్:- గార్ల మండల యు, టి, ఎఫ్,మండల మహాసభ అనంతరం కమిటీ ఎన్నిక జరిగినట్లు, గార్ల మండల ఎన్నికల వ్యవహరి ఇన్చార్జి, అధికారి, జి, భద్రు, నాయక్ తెలిపారు. అధ్యక్షులు,ఏం, సుందరకుమార్ మాట్లాడుతూ,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హక్కులు బాధ్యతలు రెండు నేత్రాలుగా భావిస్తూ ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తూ ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి మరియు సంఘ నిర్మాణానికి కృషి చేయాలని కోరారు సమస్యల పరిష్కారం కొరకు ఉద్యోగ ఉ పాధ్యాయులు ఐక్య పోరాటాల అవసరమని సుందర్ కుమార్ తెలిపారు.అనంతరం నూతన కమిటీ అధ్యక్షులుగా ఏం, సుందర్ కుమార్,ప్రధాన కార్యదర్శి: ఎస్కే షరీఫ్.ఉపాధ్యక్షులు. దేవేందర్ రెడ్డి, స్వర్ణలతమహిళా కార్యదర్శి. ఏం. రేణుకకార్యదర్శులు: బి ,సుశీల,ఏం,రాము, సిఎస్.ప్రసన్న, యు, వెంకట్రావ్అకాడమిక్ కన్వీనర్: సిఎచ్.సుబ్బారావుజిల్లాకార్యదర్శి: బి,రాజేశ్వరి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నికల అధికారి గా జి. భద్రు నాయక్ వ్యవహరించారు.

# కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను రద్దు కై,సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో..జీ ఎం కు వినతి పత్రం




రామగుండం నవంబర్ 26, (నిజం న్యూస్)ఈ దేశ కార్మికులను కట్టు బానిసలుగా మార్చుకునే విధంగా,ఈ దేశంలో.. ఉన్నటువంటి బడా కార్పొరేట్ వ్యవస్థలకు పూర్తి అనుమతులు ఇచ్చే విధంగా ఉన్న,4 కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ..ఆర్ జీ 2.జీ ఎం కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా..ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అశోక్ ఎస్ జి ఎల్ బి కె ఎస్(ఏఐఎఫ్టియు)రాష్ట్ర నాయకులు రత్నకుమార్, టిఎన్టియుసి రాష్ట్ర నాయకులు కొండి శ్రీనివాస్,ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు కే విశ్వనాథ్ లు మాట్లాడుతూ, భారతదేశ కార్మికవర్గనికి మేలు చేయలేని 4 లేబర్ కోడ్ లను తీసుకొచ్చి మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్టుగా ఈ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వ్యవహార శైలి ఉందని ఎద్దేవా చేశారు.బడా కార్పొరేట్ కంపెనీలకు మెల్ చేసే ఈ లేబర్ కోడ్ లు ఉన్నాయని, మతోన్మాద బిజెపి ప్రభుత్వం,దేశ కార్మిక వర్గంపై కనీసం సవితి తల్లి ప్రేమను కూడా చూపటం లేదని,అనేక సంవత్సరాల పోరాట ఫలితంగా సాధించుకున్నటువంటి హక్కులను కాలరాస్తున్నారని,ఒకవైపు 8 గంటల పనిదినం కావాలని కార్మిక సంఘాలు పోరాడుతుంటే,మరో వైపు12 గంటల వరకు కార్మికులతో పని చేపించుకునే విధంగా యాజమాన్యానికి పూర్తి హక్కులు కల్పిస్తున్నట్టుగా,4 లేబర్ కోడ్ లను తీసుకోని రావటం అంటే కార్మిక వర్గాన్ని రెచ్చగొట్టే విధంగా ఉందని వరున్నారు.ఇకనైనా కార్మిక ప్రయోజనాల కోసం పాలకులు ఆలోచించాలని,4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలనీ,లేని పక్షంలో కార్మిక వర్గాన్ని సమీకరించి మిలిట్ అండ్ పోరాడాలి కూడా సిద్ధం అవుతామని కేంద్ర ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో..సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు డి బుచ్చమ్మ,సదానందం. లు తదితరులు పాగొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి..



జడ్చర్ల నవంబర్ 27, (నిజం చెపుతాం) ఊర్కొండపేట గ్రామానికి సర్పంచ్ అభ్యర్థిగా నిఖిత కృష్ణ గౌడ్ నిప్రకటించిన.మాజీ మంత్రి వర్యులు మాజీ శాసనసభ్యులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కలసి కట్టుగా పని చేసిన వారికి భవిష్యత్తులో అవకాశం ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో. ఊర్కొండపేట బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు...

# "కెసిఆర్ దీక్షా ఫలమే తెలంగాణ రాష్ట్రం"

జడ్చర్ల నవంబర్ 25, (నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష ఫలితమే మనం ఈరోజు అనుభవిస్తున్న తెలంగాణ రాష్ట్రం. నేను సచ్చుడో తెలంగాణ తెచ్చుడో అనే నినాదంతో సకల జనులను ఏకం చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం తీసుకొచ్చిన ధీరుడు కెసిఆర్ . వారి విరోచితైన పోరాట ప్రతిమకు కృతజ్ఞతగా ప్రతి ఏటా నవంబర్ 29న నిర్వహించే దీక్ష దివస్ కార్యక్రమానికి సంబంధించి నేడు స్థానిక వైష్ణవి కళాశాలలో బి ఆర్ ఎస్ వి దీక్షా దివాస్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ వి జిల్లా అధ్యక్షులు నవీన్ చంద్ర రెడ్డి, నియోజకవర్గ నాయకులు సాయినాథ్ రెడ్డి, గడ్డం వినయ్, రషీద్,షాజిబ్, వర్షిత్ రెడ్డి,హర్షవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...




# ఎన్నికలలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న, అభివృద్ధి ప్రదాత రామగుండం ఎమ్మెల్యే



రామగుండం నవంబర్ 27, (నిజం న్యూస్)గురువారం ఉదయం రామగుండము ఏరియా-1ఓసిపి-5లో సంఘటిత అసంఘటిత రామగుండం-1కన్వీనర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జనగామ శ్రీనివాస్ గౌడ్ మరియు అరగంటి కృష్ణ ఆధ్వర్యంలో..మన ప్రియతమ నాయకులు రామగుండము శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పట్టు వదలని విక్రమార్కుడిలా.. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రామగుండము లో 1ఐ800 మెగావాట్ల విద్యుత్ థర్మల్ ప్లాంట్,మేడిపల్లి ఓసిపి-5 లో 500 మెగావాట్ల పంప్డ స్టోరేజ్ ప్లాంట్ ఏర్పాటుకు కేబినెట్ తో ఆమోదం తెలిపిన శుభ సందర్భంగా.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి,ఈ ప్రాంత అభివృద్ధి ప్రధాత ఐటీ శాఖామాత్యులు శ్రీధర్ బాబుకి,కాబినెట్ మంత్రులతో పాటు, మనందరి ప్రియతమ నాయకులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ.. మరియు 2వ సారి కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా కమిటీ అధ్యక్షులుగా.. నియమితులైన సందర్భంగా కార్మిక వర్గానికి మిఠాయులు పంచడం జరిగింది.ఈ సందర్భంగా..జనగామ శ్రీనివాస్ గౌడ్ మరియు అధికార ప్రతినిధి సాయికుమార్ మాట్లాడుతూ,ఈ ఏర్పాటు పట్ల కార్మిక వర్గం ఎంతో సంతోషిస్తుందని,గత 10యేండ్లలో రామగుండం ప్రాంతం బొందల గడ్డగా,అభివృద్ధికి నోచుకోక చీకటి మాయంగా మారింది.ఎమ్మెల్యేగా రాజ్ ఠాకూర్ గెలిచినాక గత 2 సంవత్సరాల పాలనలో దాదాపుగా,900 కోట్లతో అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నారు.అని సింగరేణి కార్మిక వర్గానికి సంక్షేమం కోసము అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడడం జరిగింది.ఇంకా ఈ కార్యక్రమంలో.. నాయకులు మంద రమేష్,బద్రి శంకర్, ఎల్.అశోక్,తాటికొండ అంజయ్య,చారీ, దాసరి నర్సయ్య,వెంకట నర్సయ్య, రమేష్, ఖాసీం, గోపాల్, బ్రహ్మాచారి, శ్రీకాంత్ కుమారస్వామి,సురంజాన్,ఓదెలు,ఏఐటీయూసీ నాయకులు మదన మహేష్,ప్రభుదాస్, హెచ్ఎంఎస్ నాయకులు క్రాంతి,బి ఎం ఎస్ నాయకులు భాస్కర్ రెడ్డి మరియు అధిక సంఖ్యలో.. కార్మిక వర్గం పాల్గొనడం జరిగింది.

# హరీష్ రావు వ్యాఖ్యలకు తీవ్ర నిరసనగా,వారి దిష్టిబొమ్మను దగ్ధం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు





రామగుండం నవంబర్ 27, (నిజం న్యూస్)రామగుండం అభివృద్ధికి అడ్డుపడుతున్నది బీ.ఆర్.ఎస్ నాయకులు..గట్ల రమేష్.గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో,రామగుండం ప్రజల అభివృద్ధి, రామగుండం పవర్ ప్రాజెక్టులపై అవాస్తవ ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్న మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలకు తీవ్ర నిరసనగా,వారి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు.ఈ కార్యక్రమం కోదండ రామాలయం చైర్మన్ గట్ల రమేష్ ఆధ్వర్యంలో..కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అగ్రహంతో నిర్వహించారు.పెద్ద సంఖ్యలో స్థానిక నాయకులు,వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా.. నాయకులు మహంకాళి స్వామి, గట్ల రమేష్ మాట్లాడుతూ,హరీష్ రావు ఆరోపణలు పూర్తిగా అబద్ధాల పునాది పైనే ఉన్నదని,రామగుండం అభివృద్ధిని అడ్డుకున్నది గత ప్రభుత్వమేనని,గత 10 ఏళ్లలో రామగుండంలో ఒక్క భారీ ప్రాజెక్ట్ కూడా తీసుకురాకపోయి,ఇప్పుడు వచ్చిన అభివృద్ధి నిర్ణయాలపై విమర్శించడం అంటేప్రజల తీర్పును అవమానించడం అని అన్నారు 62.5 ఏం డబ్ల్యు చిన్న యూనిట్ స్థానంలో 800 ఎం డబ్ల్యూ భారీ ప్రాజెక్ట్ - ఇది కాంగ్రెస్ ప్రభుత్వ ధైర్య నిర్ణయం.కొత్త ప్రాజెక్టు వల్ల స్థానిక యువతకు వేలాది ఉద్యోగాలు,చిన్న వ్యాపారులకు అవకాశాలు తెలంగాణ గ్రిడ్ కి భారీగా విద్యుత్ లభిస్తుందని తెలిపారు.ఎన్ టి పి సి,జెన్కో బిడ్డింగ్ పై హరీష్ రావు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు.ప్రభుత్వం స్పష్టంగా చెప్పింది. ఎన్ టి పి సి,జెన్కో రెండు సంస్థలు ఓపెన్ టెండర్ పెడతాయి.తక్కువ బిడ్ వేసిన వారికి పనులు ఇస్తారు.ఈ కార్యక్రమంలో.. నాయకులు బొంతల రాజేష్,దీటి బాలరాజు, పాతపెల్లి ఎల్లయ్య, ఎండీ.ముస్తఫా,దొంత శ్రీను కొమ్ము వేణు, బాలరాజ్ కుమార్,దాతు శ్రీనివాస్,చెరుకు బుచ్చిరెడ్డి,బొమ్మక రాజేష్,తిప్పారపు శ్రీనివాస్, సింహాచలం,ధూళికట్ట సతీష్,కొప్పుల శంకర్,సన్నీ భాయ్,గడ్డం శ్రీనివాస్, నజీమొద్దీన్,కౌటం సతీష్, నజీమ్,కుడిదెల శివ, విజయ్,ఉదయ్ రాజ్,బూర్ల శ్రీనివాస్,సత్య ప్రసాద్, ఆడెపు దశరథం, శ్రీనివాస్ రెడ్డి,కుంట సది,గుంపుల తిరుపతి,అనుమ రాములు,గుండేటి శంకర్,ఫజల్,మొబీన్, అబిద్,బర్ల స్వామి,సిరాజ్,గఫూర్, ఆరీఫ్,తూమ్ పద్మ, శాంతి,మాలెం మధు, మాధరవేన కిరణ్,అడప కృష్ణ,బిర్వాల రాజు,గుంపుల ఓదెలు, మహంకాళి అంజయ్య,చిగురు సాయి,దాముక పవన్, ఓంకార్,కనుకుంట్ల అశోక్,అల్లి శంకర్,కొమురయ్య, మల్లయ్య,వంగ వీరస్వామి,అరవింద్,లతో పాటు అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలి

**- నిబంధనల ప్రకారం నామినేషన్ల స్వీకరణ**



రామగుండం నవంబర్ 27, (నిజం న్యూస్)నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కమాన్ పూర్,రామగిరి మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. కమాన్ పూర్ మండలం ఎంపిడిఓ కార్యాలయం, జడ్పిహెచ్ఎస్, ఐ.ఈ.ఆర్.సి సెంటర్,గుండారం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం,రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం, పన్నూరు గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం, ఎం.పీ.పీ.ఎస్. పన్నూరు పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి అదే రోజు రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ ఆదేశించారు.ధాన్యం నాణ్యతను రెగ్యులర్ గా చెక్ చేయాలని అన్నారు.కల్వచర్ల ఐకేపి ధాన్యం కొనుగోలు కేంద్రం పరిధిలో ధాన్యం కొనుగోలు10 రోజుల్లో పూర్తి చేయాలని అన్నారు. కమాన్ పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ఐ.ఈ.ఆర్.సి సెంటర్ లో అవసరమైన ఫర్నిచర్ ప్రతిపాదన సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో..జిల్లా కలెక్టర్ వెంట రామగిరి ఎంపీడీవో శైలజ రాణి, తహసిల్దార్ సుమన్,కమాన్ పూర్ ఎంపిఓ సౌమ్య, ఏపిఎం పద్మ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్లో కాంగ్రెస్ నేత దౌర్జన్యం



జడ్చర్ల నవంబర్ 27, (నిజం చెపుతాం) జడ్చర్ల పోలీస్ స్టేషన్లో కాంగ్రెస్ నేతలదౌర్జన్యం కలకలం రేపింది. భూత్పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఒక యాక్సిడెంట్ కేసులో రాజీ కుదరించేందుకు పోలీస్ స్టేషన్కి వచ్చి, కోరినట్టు రాజీ జరగకపోవడంతో ఆగ్రహంతో పోలీసులు మీదే దాడి యత్నానికి దిగారు. ఈ ఘటనపై ప్రజలు తీవ్ర ఆగ్రహంవ్యక్తంచేస్తున్నారు.కానిస్టేబుల్ గల్లా పట్టి కొట్టిన కాంగ్రెస్ నేత..మంగళవారం, యాక్సిడెంట్ కేసు చర్చల మధ్య శ్రీనివాస్ రెడ్డి విధుల్లో ఉన్న కానిస్టేబుల్ భీమయ్యను గల్లా పట్టి కొట్టడంతో పాటు మరో కానిస్టేబుల్ లక్ష్మప్పను తోసేయడం చోటుచేసుకుంది. పోలీస్ స్టేషన్లోనే ఉన్న ఎస్సై జయప్రసాద్ వారించడానికిప్రయత్నించినప్పుడు, అతనిపైనా దౌర్జన్యంగా మాట్లాడి, బెదిరింపులకు పాల్పడ్డారు."నీ జాబ్ ఎంత..? నీవెంత..? నిన్ను ఇక్కడి నుంచి ట్రాన్స్ఫర్ చేస్తా.. దమ్ముంటే బయటికి రా..!" అని ఎస్సైపై దాడి చేయడానికి 30 మందికి పైగా కాంగ్రెస్ కార్యకర్తలు ప్రయత్నించినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఎస్సై స్వయంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడిని లాకప్లో పెట్టారు.పోలీసులకు రక్షణ లేకపోతే ప్రజలకు ఎలా..?ఘటన సమయంలో పోలీస్ స్టేషన్లో ఉన్న స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ పోలీస్ స్టేషన్లోనే పోలీసులకు రక్షణ లేకపోతే, సామాన్య ప్రజలు ఎక్కడికి వెళ్ళాలి..? అని ప్రశ్నిస్తున్నారు. జడ్చర్లలో జరిగిన ఈ సంఘటన జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

# ముదుపుగల్ సిపిఐ సర్పంచ్ అభ్యర్థిగా తండ సందీప్





మహబూబాబాద్,27,నవంబర్, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్)ముదుపుగల్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా సిపిఐ మండల కార్యదర్శి తండ సందీప్, మల్యాల, దామ్య తండా గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా సిపిఐ మండల సహాయ కార్యదర్శి భానోత్ లింగ్య నాయక్ సిపిఐ అభ్యర్థులను సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి సూచనలతో ఖరారు చేసి శుభాకాంక్షలు తెలియజేసిన సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి అజయ్ సారథి రెడ్డి మహబూబాబాద్ మండలంలోని ముదుపుగల్ మరియు దామ్య తండ సిపిఐ గ్రామపంచాయతీ అభ్యర్థులుగా గ్రామపంచాయతీ అభ్యర్థులుగా తండ సందీప్ బానోత్ లింగ్య నాయక్ లను సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి సూచనలతో మహబూబాబాద్ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి అజయ్ సారథి రెడ్డి ఖరారు చేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి అజయ్ సారథి రెడ్డి మాట్లాడుతూ మండలంలో ముదుపుగల్ మరియు మల్యాల దామ్య తండా గ్రామపంచాయతీ అభ్యర్థులుగా తండ సందీప్ బానోతు లింగ నాయకులను అధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా ఆయా గ్రామపంచాయతీ ప్రజలను బి అజయ్ సారథి రెడ్డి కోరారు సిపిఐ నిత్యం ప్రజల కోసం ఉద్యమిస్తూ 100 సంవత్సరాలుగా దోపిడీ లేని సమాజం కొరకు ఉద్యమిస్తుందన్నారు అనునిత్యం ప్రజా సమస్యలపై ఉద్యమించే సిపిఐ అభ్యర్థులను గెలిపించవలసిందిగా కోరారు ఈ సందర్భంగా ముదుపుగల్ గ్రామంలో గతంలో వార్డు మెంబర్ గా పనిచేసి ముదుపుగల్ గ్రామ సమస్యలపై ఉద్యమించిన తండ సందీప్ ను గెలిపించవలసిందిగా కోరారు గతంలో మల్యాల గ్రామంలో సర్పంచ్ గా పోటీ చేసిన లింగ్య నాయక్ లను నేడు దామ్య తండా గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలిపించాల్సిందని కోరారు ఈ కార్యక్రమంలో పొలగాని శ్రీనివాస్ తండ సతీష్ తేజావత్ వినయ్, విజయ్ శేఖర్,గురుస్వామి, సాయి,సుమన్, శ్యామ్ పెరుగు కుమార్ దేశ పల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న వీరవెల్లి రవి జలగం ప్రవీణ్ మంద శంకర్ గాదం శ్యాం ప్రసాద్ యాదవ్ పు ల్లఖండం రమేశ్ పాల్గొన్నారు.

# మున్సిపల్ సిబ్బందికి సూచనలు ఇస్తున్న కమిషనర్



జడ్చర్ల నవంబర్ 27, (నిజం చెపుతాం) గురువారం మున్సిపాలిటీ పరిధిలో వివిధ వార్డులలో ఆకస్మికంగా శానిటేషన్ను పరిశీలిస్తున్న కమిషనర్ శ్రీ జి లక్ష్మారెడ్డి , మున్సిపల్ సిబ్బందికి వివిధ సూచనలు సలహాలను ఇవ్వడం జరిగినది, ప్రతి కాలనీ పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత మనందరి పైన ఉన్నది కాబట్టి చెత్తను స్వచ్ఛ ఆటోలకు అందించాలని రోడ్ల పైన వేయరాదని ప్రజలను కోరడం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరేష్ మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్, మరియు సిబ్బంది కూడా పాల్గొనడం జరిగింది

# భూ హక్కులు లేని,సాగు చేస్తున్న ప్రతి రైతుకు సమగ్ర ఎరువుల యాజమాన్య కార్డులను ఇస్తాం





**-మండల వ్యవసాయ అధికారి రాజు.**

బయ్యారం:నవంబర్ 27(నిజం చెపుతాం)మండలంలో భూ హక్కులు లేని సాగు చేస్తున్న ప్రతి రైతు కుటుంబానికి, గిరిజనేతరులకు పంటల నమోదు సమగ్ర ఎరువుల యాజమాన్యం కార్డులను పంపిణీ చేస్తామని మండల వ్యవసాయ అధికారి కే.రాజు అన్నారు. మండలంలోని రామచంద్రపురం గ్రామంలో రైతు వేదికలో భూమి హక్కు లేని సాగు చేస్తున్న రైతులకు రైతు కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాసంగి పంటల సాగు చేస్తున్న ప్రతి రైతుకు సమగ్రంగా ఎరువుల పంపిణీ సక్రమంగా అందే విధంగా చర్యలు ఉంటాయని అన్నారు.రైతులు విత్తన కొనుగోలు బిల్లు,పహాని జిరాక్స్,రేషన్ కార్డు జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్, కలర్ ఫోటోతో వ్యవసాయ కార్యాలయనికి సంప్రదించి రైతు కార్డును పొందాలని తెలిపారు.ప్రతి రైతు కుటుంబానికి భూమి ఎంత ఉన్న కార్డు ఒకటి మాత్రమే ఇస్తామని తెలిపారు.దీని వలన రైతులకు ఎరువులు సక్రమంగా అందే విధంగా చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. అదేవిధంగా మండలంలోని రైతులకు సాగు మెలకువలను ఇతర సలహా సూచనలను మండల వ్యవసాయ అధికారి వాట్సప్ ఛానల్ ద్వారా ఎప్పటికప్పుడు సూచనలు,సలహాలు వారి మొబైల్ లో తెసుకొనవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈవోలు నాగరాజు,ఫయాజ్,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలి

**-విధుల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు.**

**-మండల తహశీల్దార్ నాగరాజు.**



బయ్యారం:నవంబర్ 27.(నిజం చెపుతాం)ప్రతి సీజన్లో ధాన్యం కొనుగోళ్లకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని రైతులకు ఇబ్బందులు కలగకుండా యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోలు జరగాలని ఎప్పటికప్పుడు రైతుల వివరాలు ఆన్ లైన్ చేయాలని మండల తహశీల్దార్ నాగరాజు సోసైటీ సిబ్బందిని ఆదేశించారు.గురువారం మండలంలోని జగ్గుతండ గ్రామ పంచాయతీ పరిధిలో సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి రైతులు పండించిన పంట నష్టం కాకుండా సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేసి ధాన్యం కొనుగోలును వేగవంతంచేయాలన్నారు.కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే తేమ శాతం చూసి కొనుగోలు చేయాలని వాతావరణం దృష్ట్యా రైతులు కూడా తేమ శాతం వచ్చాకనే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు.ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న క్రమంలోఅధికారులు కూడా అంతే బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐలు సందీప్,ఉపేందర్ సెంటర్ ఇంచార్జ్ ముధాకర్,రైతులు పాల్గొన్నారు.

# మండలంలో పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన ఎంపిడిఓ దీపిక



బయ్యారం:నవంబర్ 27(నిజం చెపుతాం)మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల వేళ జిల్లా అధికారుల ఆదేశాలతో గురువారం బయ్యారం మండల ఎంపీడీఓ దీపిక మండలంలోని 26 పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. మండలంలో డిసెంబర్ నెల 14న రెండో విడతలో 29 గ్రామ పంచాయతీ స్థానిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బయ్యారం,అల్లి గూడెం, జగత్ రావు పేట,లక్ష్మీపురం,కస్తూరి నగరం తదితర పోలింగ్ స్టేషన్లను పరిశీలించినట్లు తెలిపారు.మండలంలో 29 పోలింగ్ స్టేషన్లు ఉన్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు అలీ,శ్రీధర్,ఉష,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలి.

**-మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్.**



బయ్యారం:నవంబర్ 27.(నిజం చెపుతాం)బయ్యారం మండలంలోని గంధంపల్లిలో గురువారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాత గణేష్ స్వగృహంలో పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే,పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ భానోత్ హరిప్రియ నాయక్ పాల్గొని మాట్లాడుతూ మండలంలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు సమన్వయంతో పని చేయాలన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ప్రజలకు తెలుపాలన్నారు.కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి,సంక్షేమాన్ని మరిచిపోయిందని ప్రజలకు వివరించే ప్రయత్నం చేయాలన్నారు.పార్టీ బలోపేతం కోసం పట్టణ స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి గెలిపే లక్ష్యంగా ముందుకు పోవాలన్నారు.బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అంగోత్ బిందు,బానోత్ మురళి కృష్ణ,గంగుల సత్యనారాయణ,లక్ష్మణ్ నాయక్,జక్కుల సునీల్,సతీష్, నాగరాజు,నాగజ్యోతి,కీర్తి ఉదయ్,జెర్పుల శ్రీనివాస్,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికలలో బిజెపి బలపరిచిన అభ్యర్థులు విజయ దుందుభి మోగించాలి






**- దోనూరు వీరారెడ్డి**

సంస్థాన్ నారాయణపురం,నవంబర్ 27,(నిజం చెపుతాం): స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు సుర్విరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు నిధులు ఇచ్చేది కేంద్ర ప్రభుత్వమే కాబట్టి ఆ యొక్క నిధుల కోసమే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికలకు వెళుతున్నాడు కావున నిధులు ఇచ్చే కేంద్ర ప్రభుత్వ భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.డిసెంబర్ మూడో తారీకు నుండి స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్లు వేయాలి కాబట్టి మన పార్టీ అభ్యర్థులందరూ అన్ని గ్రామాలలో సర్పంచులుగా,వార్డు సభ్యులుగా బలమైన అభ్యర్థులను పోటీకి దింపాలని ఆయన కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్, ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి జగ్గలి రాజు యాదవ్,జిల్లా నాయకులు భాస్కర నరసింహ,వంగరి రఘు, దాసోజు వెంకటాచారి,ఆత్కూరి రాములు,తంగళ్ళ సత్తయ్య,నందగిరి జగత్ కుమార్,కుకుడాల మహేందర్ రెడ్డి,కుకుడాల మహేందర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శిలు బండమీది కిరణ్, చిలువేరు వెంకటేష్,మండల ఉపాధ్యక్షులు సంపతి సుధాకర్ రెడ్డి, కట్కూరి లక్ష్మీ వెంకటేష్ గౌడ్,ఎలిజాల శీను,సురువి వెంకటేష్ గౌడ్,మండల కార్యదర్శిలు జక్కర్తి నరసింహ,నర్రి లక్ష్మీనరసింహ,కోడూరు బీరప్ప,గుండె మల్లేష్ యాదవ్,పార్టీ నాయకులు, సంగిశెట్టి లక్ష్మీనారాయణ,బద్దం యాదయ్య గౌడ్,వంటల గణేష్ యాదవ్,సుర్వి లింగస్వామి గౌడ్, ముత్యాల లింగస్వామి యాదవ్,సుర్వి వెంకటేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణపై అధికారులకు శిక్షణ

**- నామినేషన్ల ప్రక్రియలో అప్రమత్తంగా ఉండాలి అదనపు కలెక్టర్ వీరారెడ్డి**






రాజపేట, నవంబర్ 27(నిజంచెపుతాం)స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై గురువారం స్టేజ్ 2 ఎన్నికల అధికారులకు రాజాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి (రెవిన్యూ) పాల్గొని, ఎన్నికల నిర్వహణలో చేయవలసిన నియమ నిబంధనలో గురించి అధికారులకు వివరించారు. అనంతరం బొందుగుల గ్రామంలో సర్పంచ్ ఎన్నికల నామినేషన్ల కార్యక్రమాన్ని పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. మొదటిరోజు మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో34 మంది సర్పంచ్ అభ్యర్థులు, 21 మంది వార్డు సభ్యులు నామినేషన్లు వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే నాగవేణి, ఎంఈఓ రమేష్, మాస్టర్ ట్రైనర్స్ ఎస్ సత్తి రెడ్డి,సిహెచ్ హృదయ కుమార్, సూపరిండెంట్ ఇన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాఘవాపురం సర్పంచ్ అభ్యర్థిగా ఎరుకుల యతీశ్వర్ గౌడ్ నామినేషన్ దాఖలు



ఆత్మకూర్(ఎం) నవంబర్ 27(నిజం చెపుతాం) పల్లెర్ల గ్రామంలో 2వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన రాఘవాపురం సర్పంచ్ అభ్యర్థి ఎరుకుల యతీశ్వర్ గౌడ్ పల్లెర్ల లోని నామినేషన్ల స్వీకరణ కేంద్రంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పురుషోత్తం రెడ్డి,వెంకట్ రెడ్డి,కొంపెల్లి వెంకటేష్, కూరెళ్ళ ప్రభాస్,నంద గౌడ్, కాటం యాదగిరి,ఒంగోల శ్రవణ్ కుమార్, మహమ్మద్ పాషా,తుమ్మలగూడెం భరత్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం బలపరిచిన ప్రశ్నించే గొంతులను గెలిపించండి...



మునుగోడు నవంబర్ 27 (నిజం న్యూస్): ప్రజా సమస్యలు ఎక్కడ ఉంటే ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుగా పోరాడేందుకు సిపిఎం బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు . గురువారం మునుగోడు మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో ఏర్పాటుచేసిన మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లక్ష్యమని మాయ మాటలు చెప్పి మోసం చేసే అభ్యర్థుల మోసపూరిత మాటలకు మోసపోవద్దని సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గత రెండు సంవత్సరాలుగా సర్పంచుల పదవి ముగిసిన నుండి గ్రామాలలో ఎక్కడ వేసిన కొంగరి అక్కడే అన్న చందంగా గ్రామాలలో సమస్యలు ఉన్నాయని అన్నారు. సమస్యలను పరిష్కరించే వారిని ప్రజలు ఆదరించాలి కానీ డబ్బుల సంచులతో వచ్చి మద్యం తో ప్రలోభ పెట్టే నాయకులకు గుణపాఠం చెప్పాలని ప్రజల్ని కోరారు . ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ , సిపిఎం మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, మండల కమిటీ సభ్యులు మిర్యాల భరత్, యాస రాణి శ్రీను, వేముల లింగస్వామి, యాట యాదయ్య, మేడి రాములు, ఒంటెపాక అయోధ్య తదితరులు ఉన్నారు...

## లింగరాజుపల్లి సర్పంచ్ అభ్యర్థిగా ఎర్ర సోమిరెడ్డి నామినేషన్ దాఖలు

ఆత్మకూర్(ఎం) నవంబర్ 27(నిజం చెపుతాం) పల్లెర్ల గ్రామంలో 2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన లింగరాజుపల్లి సర్పంచ్ అభ్యర్థి ఎర్ర సోమిరెడ్డి పల్లెర్ల లోని నామినేషన్ల స్వీకరణ కేంద్రంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నన్ను గేలిపిస్తే లింగారాజుపల్లి గ్రామాన్ని అభివృద్ధి లో ముందు ఉంచుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు



# మీ ఇంటి ఆడబిడ్డకు ఒక్క అవకాశం ఇవ్వండి పల్లెర్ల గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

**- సర్పంచ్ గా నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థి తండ మంజుల నర్సింహా గౌడ్**

ఆత్మకూర్(ఎం) నవంబర్ 27(నిజం చెపుతాం) పల్లెర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో తండ మంజుల నర్సింహ గౌడ్ ఎన్నికల కేంద్రం రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖల పత్రాలు అందజేశారు.వారు. మాట్లాడుతూ నన్ను గెలిపిస్తే పల్లెర్ల గ్రామం అభివృద్ధి లో ముందుకు వెళుతుందని ప్రతీ ఒక్కరి ఆడబిడ్డగా మీ ఇంటి సమస్యను నెరవేరుస్తానని గ్రామ అభివృద్ధి నా లక్ష్యంగా పనిచేస్తానని ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వాదించండి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు కొడిత్యాల నరేందర్ గుప్తా మాజీ ఎంపీటీసీ సభ్యులు



సోలిపురం మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సామ నల్లారెడ్డి మాజీ వార్డు సభ్యులు యూత్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల్లో స్టేజ్-2 అధికారుల పాత్ర కీలకం:కలెక్టర్ హనుమంతరావు

ఆలేరు నవంబర్ 27 (నిజం చెపుతాం) స్థానిక ఎన్నికల్లో స్టేజ్%–%2 అధికారులు ఎలాంటి పక్షపాతం లేకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశించారు.గురువారం ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన స్థానిక సంస్థల స్టేజ్%–%2 అధికారుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీకి ఒక స్టేజ్%–%2 రిటర్నింగ్ అధికారిని ప్రత్యేకంగా నియమిస్తామని,వారు ఎంపీడీవో మరియు సహాయక జిల్లా ఎన్నికల అధికారుల పర్యవేక్షణలో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలును పరిశీలించడం,గ్రామపంచాయతీని సందర్శించి పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేయడం,పోలింగ్ సిబ్బందికి శిక్షణ ఇవ్వడం వంటి పనులను ఖచ్చితంగా నిర్వహించాలని తెలిపారు.పోలింగ్ రోజు పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించడం,సర్పంచ్ మరియు వార్డు సభ్యుల ఓట్ల లెక్కింపు నిర్వహించి ఫలితాలను ప్రకటించడం స్టేజ్%–%2 అధికారుల ప్రధాన బాధ్యత అని అన్నారు.ఉప సర్పంచ్ ఎన్నిక కూడా



స్టేజ్%–%2 అధికారులే నిర్వహించాల్సి ఉంటుందని వివరించారు.స్థానిక సంస్థల్లో మెజారిటీలు తక్కువ తేడాతో ఉ ండటంతో అత్యంత జాగ్రత్తగా,నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కలెక్టర్ హితవు పలికారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు,ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్,శిక్షణాధికారులు దూడల వెంకటేష్,ఎం.తిరుపతిరెడ్డి,కార్యాలయ సిబ్బంది మరియు స్టేజ్%–%2 అధికారులు పాల్గొన్నారు.

## 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి గొంతు కోశారు

వలిగొండ నవంబర్ 27 (నిజం చెపుతాం) మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ సంఘం జిల్లా నాయకులు సాయిని యాదగిరి, పట్టణ అధ్యక్షులు నానచర్ల రమేష్ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధత ఇస్తామని నమ్మించి గొంతు కోశారని, ఈక్రమంలో షెడ్యూల్ విడుదల చేసి బీసీలకు నమ్మకద్రోహం చేశారని అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన బీసీల ఉద్యమాన్ని ఆపేది లేదని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మీద పెద్ద ఎత్తున పోరాటం చేసి 42 శాతం రిజర్వేషన్లు సాధించుకుంటామని అన్నారు.



## నామినేషన్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**- జిల్లా ఎస్పీ సునిత రెడ్డి**
**- సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతలపై కఠిన పర్యవేక్షణ**
**- జిల్లావ్యాప్తంగా బందోబస్తు పటిష్ఠం - సమస్యాత్మక గ్రామంపై ప్రత్యేక నిఘా**
**- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు**
**- శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ లేదు కఠినంగా వ్యవహారిస్తాం**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 27 (నిజం చెపుతాం)గురువారం రోజు గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల మొదటి విడత నామినేషన్ల దృష్ట్యా గోపాల్ పేట్, మండలంలోని గోపాల్ పేట్, తాడిపత్రి, గ్రామపంచాయతీలు మరియు ఎదుల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎదుల గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన నామినేషన్ మరియు పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్.ఆకస్మికంగా పరిశీలించారు.నామినేషన్ కేంద్రాల్లో విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందితో ఎస్పీ గారు ప్రత్యేకంగా మాట్లాడి, ఎన్నికల నియమావళి ప్రకారం నామినేషన్ ప్రక్రియ పూర్తిగా నిష్పక్షపాతంగా, శాంతియుతంగా జరుగేలా పనిచేయాలని పలు సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛిత పరిస్థితులు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు పారదర్శకమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత ప్రతి సిబ్బందిపైన ఉందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...ఎన్నికలలో శాంతిభద్రతలను కాపాడటంలో ఎలాంటి రాజీ ఉండదు. ఎన్నికల ప్రక్రియను భంగపరచాలని చూస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు."అని స్పష్టం చేశారు.జిల్లాలోని సెన్సిటివ్ గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, ప్రతి పోలింగ్ కేంద్రంలో పకడ్బందీ బందోబస్తు, పేట్రోలింగ్, క్విక్ రెస్పాన్స్ టీంలను సిద్ధంగా ఉంచినట్లు ఎస్పీ గారు తెలిపారు. అక్రమ డబ్బు, మద్యం పంపిణీ, బెదిరింపులు, అనైతిక ప్రలోభాలు వంటి తప్పిదాలు ఎక్కడైనా గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వర్ రావు, కొనపర్తి సిఐ కృష్ణయ్య గోపాల్పేట్ ఎస్సై, నరేష్, రేవల్లి ఎస్సై, రజిత, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# బాల్యవివాహాలు లేని భారతదేశంగా తీర్చిదిద్దాలి...







**- వనపర్తి జిల్లాను బాల్య వివాహరహిత జిల్లాగా మార్చాలి..**
**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**
**- ఆర్డీఎస్ ప్రెసిడెంట్ చిన్నమ్మ థామస్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 27 (నిజం చెపుతాం)నేడు పాఠశాలలో బాల్ వివాహ్ ముక్త్ భారత్ మొదటి వార్షికోత్సవాన్ని రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారు జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ యాక్సెస్ టు జస్టిస్ ప్రోగ్రాంలో భాగంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కలెక్టర్ శ్రీ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ కేంద్ర మహిళ మరియు శిశు అభివృద్ధి సంక్షేమ శాఖ మంత్రి గారు 2024 నవంబర్ 27న న్యూఢిల్లీలో బాల్య వివాహ్ ముక్త్ భారత్ ప్రోగ్రాంను ప్రారంభించడం జరిగింది. బాల్యవివాహాలు నిర్మూలించడానికి వందరోజుల ప్రత్యేక ప్రచారంలో భాగంగా పాఠశాలలు మరియు కళాశాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి బాల్యవివాహాలు లేని భారతదేశంగా తీర్చిదిద్దాలి అని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డీఎస్ ప్రెసిడెంట్ చిన్నమ్మ థామస్ మాట్లాడుతూ బాల్య వివాహ రహిత భారతదేశం అనే లక్ష్యాన్ని సాధించడానికి వేగవంతం చేయడానికి అన్ని రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలలో వందరోజుల ఇంటెన్సివ్ థీమాటిక్ ప్రచారాన్ని నవంబర్ 27 2025 నుండి మార్చి 8 2026 వరకు చేపట్టాలని నిర్ణయించడం జరిగింది. ఈ ప్రచారం యొక్క మొదటి దశ 2025 నవంబర్ 27 నుండి ప్రారంభమై 2025 డిసెంబర్ 31 వరకు కొనసాగుతుంది ఇది పాఠశాలలు కళాశాలలో మరియు విశ్వవిద్యాలయాల ద్వారా అవగాహన కల్పించడం పై దృష్టి పెడుతుంది. చర్చలు, వ్యాస పోటీలు ప్రతిభ వేడుకలు మరియు నోటీసు బోర్డులు తరగతి గదులపై పోస్టర్లు మొదలైన కార్యక్రమాలు ఉంటాయి. రెండవ దశలో 2026 జనవరి 1 నుండి 2026 31 వరకు దేవాలయాలు, మసీదులు, చర్చలు, గురుద్వారాలు వివాహ మందిరాలు వంటి మతపరమైన ప్రదేశాలు మరియు వివాహ సంబంధిత సేవా ప్రదాతలపై దృష్టి కేంద్రీకరించబడుతుంది. మూడవ దశ ఫిబ్రవరి 1 2026 నుండి మార్చి 8 2026 వరకు గ్రామపంచాయతీలు మరియు మున్సిపల్ వార్డులపై దృష్టి సారించి కమ్యూనిటీ స్థాయి యాజమాన్యాన్ని బలోపితం చేస్తుంది. గ్రామ సభ సమావేశాలు మరియు మున్సిపల్ వార్డు సమావేశాలు బాల్యవివాహాలను ఒక నిర్దిష్ట ఎజెండా అంశంగా తీసుకోవచ్చు మరియు పంచాయతీలు తమ ప్రాంతాలను బాల్య వివాహ రహితంగా ప్రకటించే తీర్మానాలను ఆమోదించమని ప్రోత్సహించాలి.వనపర్తి జిల్లాను కూడా బాల్య వివాహరహిత జిల్లాగా మార్చడానికి మనమందరం కృషి చేయాలి. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి హ్యాండ్ ప్రింట్ స్టాప్ చైల్డ్ మ్యారేజ్ బ్యానర్, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోస్టర్లు, ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. విద్యార్థులు బాల్యవివాహాలపై స్కిట్, డాన్సులు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ ఉమాదేవి,డి డబ్ల్యు ఓ సుధారాణి, డిసిపిఓ రాంబాబు, డి ఎం హెచ్ ఓ సాయినాథరెడ్డి, జి సి డి వో సుబ్బలక్ష్మి, సఖి సి ఏ కవిత, ప్రిన్సిపాల్ సరస్వతి ,సి టీం ఎస్సై అంజద్ ఖాన్, సి డబ్ల్యూ సి మెంబర్ విజయ్ , వనపర్తి జిల్లా సిపిఎంవోలు, యాక్సెస్ టు జస్టిస్ వనపర్తి జిల్లా కోఆర్డినేటర్ ఎడ్విన్ ,ఏ టు జె సోషల్ మొబిలైజర్స్ ఏ రాజశేఖర్ ,ముబీన్, దివ్యభారతి, ఆర్డీఎస్ సీనియర్ స్టాప్ జ్యోతి, అరుణ, మింటాథామస్, రమాదేవి, సింగారం రామకృష్ణ, సూర్యవంశం మొగులయ్య, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## పలు శుభకార్యాలకు హాజరైన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 27 (నిజం చెపుతాం)ఖిల్లా ఘనపూర్ మండలం, బక్క తండా లో జరిగిన బిక్ష పతి నాయక్,అనిత ల వివాహ రిసెప్షన్ లో పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన నిరంజన్ రెడ్డి.వనపర్తి మండలం, చిట్యాల పడమటి తండా కి చెందిన రవీందర్ నాయక్ నూతన గృహ ప్రవేశానికి హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి గారివెంటనాయక్,శేఖర్ మాజీ ఎంపిపి కృష్ణ నాయక్,మండల పార్టీ అధ్యక్షుడు కే మాణిక్, సింగల్ విండో అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రావు, వేణు రెడ్డి, మాధవరెడ్డి, దేగ మహేశ్వర్ రెడ్డి, శంకర్ నాయక్, చిట్యాల రాము, మాజీ సర్పంచ్ ఫుల్ సింగ్ నాయక్, జయరాములు నాయక్, చిన్న కోటయ్య, సుధాకర్, కర్ణాకర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శిగా హాసన్ బాద సర్పంచ్ సతీష్ రావు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. నవంబర్ 27..నిజం చెపుతాం న్యూస్.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు చిగురుపాటి కుమార్ స్వామి,రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యదర్శిగా నియమించినట్లు పత్రికా



ప్రకటనలో పేర్కొన్నారు.దీనికి సంబంధించిన ఉత్తర్వులు రాష్ట్ర కిసాన్ మోర్చ అధ్యక్షులునుండి గురువారం అందినట్లు సర్పంచ్ సతీష్ రావు తెలిపారు.ఈ సందర్భంగా సతీష్ రావు మాట్లాడుతూ...తాను బిజెపిలో చేరినప్పటి నుండి పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు చేస్తున్న సేవను గుర్తించి ఈ బాధ్యతలు తనకు అప్పగించినట్లు పేర్కొన్నారు.తనకు అప్పగించిన బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని సర్పంచ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా తనకు సహకరించిన ఎమ్మెల్సీ సోము వీర్రాజు,జిల్లా బిజెపి అధ్యక్షులు అడబాల సత్యనారాయణ,బిజెపి కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కుమారస్వామి,రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవ్,రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి లక్ష్మీ ప్రసన్న, మాజీ ఎమ్మెల్యే అయ్యాజీ వేమ, అనకాపల్లి బిజెపి ఇంచార్జ్ కర్రి చిట్టిబాబు,రాష్ట్ర,జిల్లా, నియోజకవర్గ,మండల బిజెపి నాయకులు తదితరులకు సర్పంచ్ సతీష్ రావు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మినీ అంగన్వాడీ సెంటర్స్ ను మెయిన్ సెంటర్స్ గా మారుస్తున్న ఉత్తర్వులను అంగన్వాడి కార్యకర్తలకు అందజేసిన బాపట్ల ఎమ్మెల్యే

బాపట్ల (నిజం చెపుతాం)బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాపట్ల %×జణూ% ప్రాజెక్ట్ మినీ అంగన్వాడి సెంటర్స్ ను మెయిన్ అంగన్వాడి సెంటర్స్ గా మార్పు చేస్తూ మినీ అంగన్వాడి కార్యకర్తలైనటువంటి నలుగురికి మెయిన్ అంగన్వాడి కార్యకర్తలుగా మార్పు చేసిన ఉత్తర్వులను బాపట్ల ఎమ్మెల్యే చేతుల మీదగా అందజేశారు. మరియు అంగన్వాడి సెంటర్లకు సరఫరా అయినటువంటి ఫ్రీ స్కూల్ కిట్స్ ను ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు చేతుల మీదుగా ఇప్పించటం జరిగింది. మచ్చ వారి పాలెం,సత్యవతి పేట, రజక పేట ,హాస్పిటల్ ఏరియా వారికి మెయిన్ అంగన్వాడి కార్యకర్తలుగా ప్రమోషన్ ఇవ్వడం జరిగింది.




Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## మోడల్ అసెంబ్లీలో పాల్గొన్న యాళ్ల సహర్షకు సత్కారం



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (కాజులూరు)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. నవంబర్ 27..నిజం చెపుతాం న్యూస్... రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నవంబర్ 26 న అమరావతి శాసనసభలో పాఠశాల విద్యార్థులతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పాఠశాల శాసనసభలో రామచంద్రపురం నియోజకవర్గం నుండి కాజులూరు ఉన్నత పాఠశాల విద్యార్థిని యాళ్ళ సహర్ష పాల్గొంది.సహస్ర అరుదైన అవకాశాన్ని దక్కించుకుని పాఠశాల గౌరవాన్ని ఇనుమడింపజేసినదని ప్రధానోపాధ్యాయులడు మార్ని విష్ణుమూర్తి అభినందించారు.. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు భారత దేశ రాజ్యాంగ గొప్పదనం తెలియజేయడం కోసం ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఒక స్టూడెంట్ ను వారి సహపాఠ్య కార్యక్రమాలలో ప్రతిభ,విద్యా ప్రగతి ఆధారంగా ఎంపిక చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఆ విధంగా ఎంపికైన విద్యార్థులతోనవంబర్ 26 న అమరావతిలో పాఠశాల అసెంబ్లీ ఏర్పాటు చేశారని అందులో కాజులూరు హై స్కూల్ విద్యార్థిని సహర్ష నియోజకవర్గ ఎమ్. ఎల్. ఏ పాత్ర పోషించడం గ్రామానికి గర్వకారణమని హెచ్ఎం పేర్కొన్నారు.ఈ సందర్భంగా సహర్ష ను పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ పెంటపాటి పద్దరాజు, మండల విద్యా శాఖాధికారులు ఎస్. డేవిడ్ పి.జాన్ లు, ఫస్ట్ అసిస్టెంట్ చింతా నారాయణమూర్తి, పాఠశాల విద్యాదాత అన్యం శ్రీ రామచంద్ర మూర్తి, గైడ్ టీచర్ గుత్తుల విజయ లక్ష్మి, స్టాఫ్ సెక్రటరీ కె.హరనాథ్, టీచర్స్ బాషా,కె.సత్య ప్రసాద్, లక్ష్మీ కామేశ్వరీ, బుజ్జి బాబు, సుబ్రహ్మణ్యం తదితరులు జ్ఞాపికతో సత్కరించి అభినందించారు.

## కూటమి ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యత-వాసంశెట్టి సత్యం




ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (కె గంగవరం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో, నవంబర్ 27 నిజం చెపుతాం న్యూస్. కూటమి ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ.. విద్యాలయాలకు అవసరమైన సదుపాయాల కల్పనకు నిధులు మంజూరు చేస్తుందని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. కె గంగవరం మండలం తామరపల్లిలో మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మనబడి -మన భవిష్యత్తు పథకం కింద రూ.12 లక్షలతో నిర్మించిన వంటశాలను, మరుగుదొడ్లను మండల విద్యాశాఖ అధికారి ఏ నాగరాజు, తహసిల్దార్ శ్రీరాం ప్రసాద్, కూటమి పార్టీ నాయకులు , గ్రామ పెద్దలు సమక్షంలో సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో విద్యా వ్యవస్థలో పలు సంస్కరణలు తీసుకొచ్చార న్నారు. విద్య ద్వారానే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉ న్నందున విద్యా రంగానికి అధికంగా నిధులు కేటాయిస్తున్నారన్నారు. విద్యార్థి దశ చాలా కీలకమైనదని, చిన్ననాటి నుంచి సక్రమమైన మార్గంలో విద్యార్థులను నడిపించడం ద్వారా బావి భారత పౌరులుగా ఎదుగుతారన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదేశాల మేరకు పాఠశాలలో నిర్మించిన వంటశాలను ప్రారంభించడం జరిగిందన్నారు.విద్యకు సంబంధించి సమస్యలను సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా సహకరిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగేలా, విద్యాశాఖ అధికారులు, ఉ పాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీ రామ్ ప్రసాద్, మండల విద్యాశాఖ అధికారి ఏ నాగరాజు, గ్రామ సర్పంచ్ తోకల మంగ, ఉప సర్పంచ్ బోయపాటి మంగాదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి వెంకట సుబ్బారావు, మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ సురేంద్ర రెడ్డి, టిడిపి మండల ప్రచార కార్యదర్శి చిల్లి నాగేశ్వరరావు, గన్ని శ్రీను, కంచుమర్తి బాబురావు,కూటమి పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ నగర పరిశుభ్రతకు ప్రజల సహకారం అవసరం

**- కమిషనర్ సత్యనారాయణ.**



కాకినాడ,నవంబర్ 27(నిజం ప్రతినిధి): కాకినాడ నగరాన్ని శు భ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దడంలో ప్రతి పౌరుడి బాధ్యత అత్యంత ముఖ్యమని నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎన్‌వివి సత్యనారాయణ పౌరులను కోరారు. గురువారం ఉదయం నగరంలోని డైరీ ఫార్మ్ సెంటర్ ప్రాంతంలో శానిటేషన్ నిర్వహణ పనులను పరిశీలించారు. పర్యటనలో భాగంగా టిఫిన్ సెంటర్లు, టీ స్టాల్స్ వద్ద రోడ్డుపై చెత్త పడేయడం గమనించిన కమిషనర్, అక్కడి వ్యాపార యాజమాన్యాలను కఠినంగా హెచ్చరించారు. షాపుల వద్ద డస్ట్ బిన్లు ఏర్పాటు చేయడం తప్పనిసరి అని, వినియోగదారులు రోడ్డు మీద చెత్త వేయకుండా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఇంకా కాలువల్లో చెత్త పేరుకుపోయిన చోట్ల పరిశీలించిన ఇంచార్జ్ కమిషనర్ ు ప్రతిరోజూ డ్రైనేజీలను శుభ్రంగా ఉంచేలా పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వర్తించాలి అని సూచించారు. డ్రైనేజ్పై అక్రమ నిర్మాణాలను తొలగించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.తరువాత రాజీవ్ గృహకల్ప సముదాయంలో త్రాగునీటి నిల్వను పరిశీలించి నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం సంజయ్ నగర్ ప్రాంతంలోని సాగ్రిగేషన్ సెంటర్‌ను సందర్శించగా, అక్కడి పరిస్థితులను హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వి చరణ్ వివరించారు. కమిషనర్ వెంట సచివాలయ సిబ్బంది తదితరులున్నారు. అన్న క్యాంటీన్ పరిశీలనపర్యటనలో భాగంగా కమిషనర్ సత్యనారాయణ డైరీ ఫార్మ్ సెంటర్లోని అన్న క్యాంటీన్‌ను కూడా తనిఖీ చేశారు. అల్పాహారం కోసం వచ్చిన ప్రజలను పలకరించి, ఆహార నాణ్యతపై అభిప్రాయాలు సేకరించారు. అవసరమైతే మార్పులు చేస్తామని కమిషనర్ సత్యనారాయణ భరోసా ఇచ్చారు.

## ప్రభుత్వం రైతులకు ప్రవేశపెట్టిన ఐదు సూత్రాలు తెలుసుకోవాలి

**%-%అడిషనల్ డైరెక్టర్ (హెల్త్)డా.ఎన్. రాజని కుమారి.**



కాకినాడ, నవంబర్ 27 (నిజం ప్రతినిధి):గురువారం అడిషనల్ డైరెక్టర్ (హెల్త్) డా. ఎన్. రాజని కుమారి , జాయింట్ డైరెక్టర్ డా. కృష్ణమూర్తి ,డెప్యూటీ డైరెక్టర్ డా. అంబేద్కర్ తో కలిసి కాకినాడ అర్బన్1962 మొబైల్ వెటర్నరీ అంబ్యులేటరీ యూనిట్‌ను సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా రైతాంగం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. పశుసంవర్ధక శాఖ ద్వారా పాలు, గుడ్లు, మాంసం రాష్ట్ర స్థూల విలువ జోడింపునకు ఎంతో దోహదపడతాయని, వీటిని పెంపొందించడంతోనే పాడి రైతులకు, రాష్ట్రానికి అభివృద్ధి జరుగుతుందని ఆమె తెలిపారు. రైతులకు సహాయకారిగా నిలిచి, పశువుల ఆరోగ్యాభివృద్ధిలో 1962 మొబైల్ వెటర్నరీ సేవలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.సందర్భంగా, రైతులకు సమయానుకూలంగా పశువైద్య సేవలను అందిస్తున్న 1962 అంబులెన్స్ బృందం అందిస్తున్న సమర్థవంతమైన మరియు అంకితభావ సేవలను అధికారులు అభినందించారు.ఈ సందర్శనలో భాగంగా డా. బాల సువర్ణ, పారావెట్ బాలయోగి, మరియు పైలట్ శ్రీను (కాకినాడ అర్బన్) ను వారి ఉత్తమ సేవలు మరియు పశుసంవర్ధక రంగానికి చేసిన కృషికి గాను సన్మానించారు.

## కేంద్రం నిధులతోటే గ్రామాలు అభివృద్ధి సాధ్యం

**- నిర్మల్ జిల్లా అధ్యక్షుడు నితేష్ రాత్తో**







నవంబర్ 27 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతా)కేంద్ర నిధులతోటే గ్రామాల అభివృద్ధి ఈ విషయాన్ని గ్రామాల్లోకి ప్రచారం చేయండి బిజెపి కార్యకర్తలకు నిర్మల్ జిల్లా పిలుపునిచ్చారు గ్రామ పంచాయితీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మాత్రమే నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ అన్నారు పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో ఆయన నిర్మల్ జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో బిజెపి కార్యకర్తలకు సర్పంచ్ ఎన్నికలపై అనుసరించాల్సిన వ్యూహం పై దిశ దేశం చేశారు గ్రామీణ రోడ్డు పీఎం కిసాన్ నిధులు మరుగుదొడ్లు గ్రామీణ ఉపాధి హామీ పథకం వీధి దీపాలు చానా వాటికలు స్మశాన వాటికలు నిర్మాణం కొరకై ఇతర అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం నిధులతోనే కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు

## ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సీ రివిజన్(ఎస్ఐఆర్ - సర్) కార్యకలాపాలు సజావుగా నిర్వహించాలి






కాకినాడ నవంబర్ 27 (నిజం ప్రతినిధి): ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సీ రివిజన్(ఎస్ఐఆర్ - సర్) ఇతర ఎన్నికల అంశాలపై గురువారం ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఎలెక్టోరల్ అధికారి వివేక్ యాదవ్ వెలగపూడి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈఆర్ఓలతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జిల్లా అధికారులతో కలిసి హాజరయ్యారు. ఎస్ఐఆర్ పై ఏఈఆర్ఓ, బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ కార్యక్రమాలు, సర్ జాబితా మ్యాపింగ్, బీఎల్వోలకు ఐడీ కార్డు పంపిణీ, ఫారం పెండెన్సీ, ఎపీక్ కార్డులు పంపిణీ, పోలింగ్ కేంద్రాల రాసలైజేషన్ వంటి అంశాలపై చీఫ్ ఎలెక్టోరల్ అధికారి.. అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. కాకినాడ జిల్లాలో ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సీ రివిజన్(ఎస్ఐఆర్ - సర్) కార్యకలాపాలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టమన్నారు. ఇందుకు సంబంధించి ఈఆర్ఓ, బీఎల్వోలకు ఈనెల 25 నాటికి శిక్షణా కార్యక్రమాలు పూర్తి చేసామన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా బిఎల్వోలకు 2002, 2025 ఓటర్ల జాబిత మ్యాపింగ్ ప్రక్రియ 37.53 శాతం పూర్తయిందన్నారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉన్న 1640 బూతు లెవల్ అధికారులకు 1624 మందికి బీఎల్వో ఐడీ కార్డులు పంపిణీ చేశామని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ వివరించారు. ఫారం పెండెన్సీకి సంబంధించి 147 క్లెయిమ్ లను సకాలంలో పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో ప్రస్తుతం 1640 పోలింగ్ కేంద్రాలు ఉండగా పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ లో భాగంగా 185 పోలింగ్ కేంద్రాలు కొత్తగా ప్రతిపాదించడం జరిగిందని జిల్లా కలెక్టర్..చీఫ్ ఎలెక్టోరల్ అధికారికి వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీఆర్వో వెంకటరావు, బీసీ కార్పొరేషన్ ఈడీ ఏ శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఎన్నికల సిబ్బంది ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా విక్రయంపై కఠిన చర్యలు,8 మంది అరెస్టు




నవంబర్ 27 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) ఖానాపూర్ మండలంలో వివిధ కేసుల్లో నాటుసారా తయారీ, విక్రయం, రవాణాకు పాల్పడిన ఎనిమిది మంది ముద్దాయిలను పట్టుకుని తహసీల్దార్ గారి ముందు బిండోవర్ చేసినట్లు పోలీస్ విభాగం తెలిపింది.నాటుసారాయిపై ఎటువంటి రాయితీ లేదు, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు అని ఎస్ఐ అభిశేఖర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు సాయి, రాజేందర్ పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా వ్యయ పరిశీలకులు సయ్యద్ సలావుద్దీన్.



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 27 (నిజం చెపుతాం) గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి జిల్లాకు వ్యయ పరిశీలకులుగా (ఎక్స్పెండ్ టీచర్ అబ్జర్వర్) నియమించబడ్డ సయ్యద్ సలావుద్దీన్, గురువారం సాయంత్రం కలెక్టరేట్లోని తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కు పూల మొక్కను అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఇరువురు గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై చర్చించారు.

## పంచాయతీ ఎన్నికలపై ఏమైనా ఫిర్యాదులు ఉంటే సంప్రదించవచ్చు

**- గ్రామ పంచాయతీ ఎన్నికల జిల్లా పరిశీలకులు ఆయేషా మస్రత్ ఖానం.**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 27 (నిజం చెపుతాం) జిల్లాలో మూడు దశల్లో నిర్వహించబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు ఉంటే ప్రజలు తమను సంప్రదించవచ్చునని జిల్లా గ్రామ పంచాయతీ ఎన్నికల పరిశీలకులు ఆయేషా మస్రత్ ఖానం గురువారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని అటవీ శాఖ వసతి గృహం నందు తాము అందుబాటులో ఉంటామని, ఎన్నికలపై ఫిర్యాదులను ఇవ్వాలనుకున్నవారు నేరుగా సంప్రదించి, ఫిర్యాదులు ఇవ్వవచ్చన్నారు. లేదా 9959284786 ఫోన్ నెంబర్ ద్వారానైనా ఫిర్యాదులపై సంప్రదించవచ్చునని పేర్కొన్నారు. ఓబ్ సర్వర్ గ్రూప్ నిర్మల్ ఆర్థరైట్ జిమెయిల్ డాట్ కం మెయిల్ ఐడి ద్వారానైనా ఫిర్యాదులను వ్యక్తపరచవచ్చునని వివరించారు. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు ఫిర్యాదులను నిర్భయంగా ఇవ్వవచ్చునని జిల్లా గ్రామ పంచాయతీ ఎన్నికల పరిశీలకులు ఆ ప్రకటనలో తెలిపారు.

## ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్ ను పరామర్శించిన ఆత్రం సుగుణక్క



నేరడిగొండ నవంబర్ 26(నిజం న్యూస్, ప్రతినిధి ):గుడిహత్నూర్: ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్ పెద్దనాన్న కొడుకు గంగాసింగ్ గురువారం అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కుమురంభీమ్ ఆసిఫాబాద్ డీసీసీ ఆత్రం సుగుణక్క గురువారం తోషం తాండాలోని వారి నివాసానికి వెళ్లి నరేష్ జాదవ్‌తో పాటు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.సుగుణక్క వెంట నార్నూర్ మాజీ ఎంపీటీసీ పరమేశ్వర్, విశాల్, సంతోష్ తదితరులు ఉన్నారు.

## బాసర త్రిబుల్ ఐటీ ని సందర్శించిన డొంకేశ్వర్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

నవంబర్ 27 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)విద్యా, విజ్ఞాన, అవగాహన యాత్రలో భాగంగా పీఎం. శ్రీ జడ్పిహెచ్ఎస్ డొంకేశ్వర్ విద్యార్థులు, ఉపాధ్యాయులు బాసర ట్రిపుల్ ఐటిని సందర్శించారు.ఈ సందర్భంగా ఆర్జీయుకేటి వి. సి. ప్రొఫెసర్ ఏ. గోవర్ధన్ మాట్లాడుతూ బడి పిల్లలకు విశ్వవిద్యాలయ సందర్శన వల్ల విజ్ఞాన సంబంధిత శాస్త్రీయ దృక్పథం అనబడుతుందని, సాంకేతిక నైపుణ్యాలు, సృజనాత్మకత పెంపొందుతాయని అవివారి మానసి కొల్లాసానికి దోహదం చేస్తాయని అన్నారు, విద్యార్థులకుజీవిత గమనాన్ని ఎంచుకోవడానికి మార్గదర్శనం చేయడానికి శాస్త్ర శోధనను అభివృద్ధి చేసేందుకు ఇలాంటి యాత్రలు చేయాలన్నారు. ఓ. ఎస్ .డి. ప్రొఫెసర్ ఈ మురళీధర్షన్ మాట్లాడుతూ విద్యార్థులకు ఒత్తిడి లేని విద్య అందించాలంటే వారు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలని, అందుకు ఇలాంటి విజ్ఞాన యాత్రలు దోహదపడతాయని, బాహ్య ప్రపంచంలో సహజంగా జరిగే విషయాలను అర్థం చేసుకునే అవకాశాన్ని ఈ యాత్రను కల్పిస్తాయి, తరగతి గదిలోనే పూర్తి విజ్ఞానం రాదని కొత్త ప్రదేశాలలో ఉన్న సంస్కృతి,జీవవైవిద్యం ,భౌగోళిక మార్పులను విద్యార్థులు గ్రహించి తమ జ్ఞాన పరిధిని పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్లు డా.ఎస్. విటల్, డా.కే. మహేష్, ఎస్ శేఖర్, రసాయన శాఖ విభాగాధిపతి డా. బి.శ్రీనివాస్, భౌతిక శాస్త్ర శాఖ అధిపతి డాక్టర్ జి దేవరాజు, మంద సతీష్, చింతా నరేష్, ఇరు శాఖలకు చెందిన ల్యాబ్ సిబ్బంది, డొంకేశ్వర్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# గోండుగూడ గ్రామంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తా

## - గ్రామ సందర్శనలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్



నేరడిగొండ నవంబర్ 26(నిజం న్యూస్, ప్రతినిధి ):ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని ఇజ్జార్ జిపి పరిధిలోని మారుమూల గోండుగూడ గ్రామాన్ని ఈరోజు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పర్యటించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గ్రామస్తులు, మహిళలు శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు మాట్లాడుతూ. గూడలకు రాజ్యం కల్పించిన ఘనత కేసీఆర్ దని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, రవీందర్ రెడ్డి, రమేష్, అనిల్ యాదవ్, భారత్, రవీందర్, గంగాసింగ్, నజీర్, రాహుల్ తదితరులు ఉన్నారు.

# భీమన్న గుట్ట రక్షణ కోసం ముదిరాజుల 3వ రోజు రిలే నిరాహార దీక్ష




నవంబర్ 27:(నిర్మల్ జిల్లా ప్రతినిధి, నిజం చెపుతాం)నిర్మల్ జిల్లా కేంద్రంలో భీమన్న గుట్ట రక్షణ కోసం ముదిరాజు కులస్తులు చేపట్టిన సేవ్ భీమన్న గుట్ట" రిలే నిరాహార దీక్ష మూడో రోజు కూడా కొనసాగింది. పవిత్ర భూమిపై జరుగుతున్న భూకబ్జాలను అరికట్టాలంటూ ముదిరాజ్ కులస్తులు తీవ్రంగా డిమాండ్ చేస్తోంది.భీమన్న గుట్ట పుణ్యస్థలం జీవనాధార భూమిదివ్యనగర్ సమీపంలోని సుమారు 63 ఎకరాల భూమి ముదిరాజుల ఆధ్యాత్మిక, సామాజిక జీవనంలో కీలకమైందని దీక్షలో పాల్గొన్న వారు తెలిపారు.పూజలు,పండ్ల తోటల రూపంలో అనేక కుటుంబాల జీవనోపాధిగా ఉన్న ఈ భూమిపై అక్రమ కబ్జాలు పెరుగుతున్నాయనే ఆవేదన వ్యక్తమైంది.అక్రమ కబ్జాలపై ఆగ్రహం అధికారుల నిర్లక్ష్యం హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం సమాజానికి కేటాయించిన భూమిపై కొంతకాలంగా జరుగుతోన్న ఆక్రమణలను ఆపేందుకు పలు వినతులు చేసినా అధికారులు స్పందించక పోవడం పై ముదిరాజులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మాటలు తప్ప చర్యలు కనిపించక పోవడం వల్లే ఈ దీక్ష కొనసాగుతోందని వారు పేర్కొన్నారు.న్యాయం జరిగేంతవరకు దీక్ష కొనసాగుతుంది అనిదీక్షలో పాల్గొన్న ముదిరాజులు మాట్లాడుతూ...భీమన్న గుట్ట మా ఆత్మగౌరవ ప్రతీక. పవిత్రస్థలం భూమి ని కాపాడటం మా బాధ్యత. సమస్యను అధికారులు వెంటనే పరిష్కరించకపోతే పోరాటం మరింత ఉధృతం అవుతుంది. న్యాయం జరిగే వరకు మా దీక్ష ఆగదు" అని స్పష్టం చేశారు. ముదిరాజ్ కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం మూడో రోజు దీక్షలో ముదిరాజ్ సమాజ పెద్దలు, మహిళలు, యువత, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సంఘ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు. భీమన్న గుట్టను రక్షించడంలో అందరూ ఒక తాటిపైకివచ్చి నినాదాలు చేశారు.అధికారుల పై ప్రజల ఆశలు పవిత్ర భూమిని కాపాడాలని అధికారులు ఆలస్యం చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ముద్రాజ్ ప్రజల డిమాండ్. నిరాహార దీక్షలు మూడో రోజుకు చేరడంతో సమస్య పరిష్కారం కోసం జిల్లా ప్రజలంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# చిన్న వయసులో చనిపోవడం బాధకారం - ఆడే గజేందర్



నేరడిగొండ నవంబర్ 26(నిజం న్యూస్, ప్రతినిధి ): నేరడిగొండ మండల కేంద్రానికి చెందిన ఆల్వే సాయి తమ్ముడు ఆల్వే చరణ్ (25) మృతి చెందిన విషయం తెలుసుకున్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ వారి ఇంటికెళ్ళి పార్థివదేహానికి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, షేక్ వకీల్, యండి సద్దాం, మౌలానా తాజాముల్, మనోజ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై జిల్లా వ్యాప్తంగా పటిష్ట బందోబస్తు





నవంబర్ 27 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)అక్రమ రవాణాకు చెక్%ౌ% జిల్లా వ్యాప్తంగా 12 చెక్ పోస్టుల ఏర్పాటు

నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు" %–% ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ హెచ్చరికస్థానిక సంస్థల ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా సాగేందుకు నిర్మల్ జిల్లా పోలీసులు విస్తృత భద్రతా చర్యలను చేపట్టారు. ఈ క్రమంలో, జిల్లా వ్యాప్తంగా 8 ఇంటర్‌స్టేట్ చెక్ పోస్టులు4 ఇంటర్–డిస్ట్రిక్ట్ చెక్ పోస్టులు మొత్తంగా12 చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్టు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ తెలిపారు.ఎన్నికల సమయంలో అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణా, మద్యం సరఫరా, డబ్బుల పంపిణీ, మరియు ఇతర ఎన్నికల నిబంధనలకు విరుద్ధమైన చర్యలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్టు ఎస్పీ పేర్కొన్నారు.

12 చెక్ పోస్టుల వివరాలు

ఇంటర్‌స్టేట్ చెక్ పోస్టులు

–సారంగాపూర్ %–% రామ్‌సింగ్ –తాండా చెక్ పోస్ట్

కుబీర్ మండలం– మూడు చెక్ పోస్టులు:

సిర్పెల్లి హెచ్ చెక్ పోస్ట్

సేవాలాల్ తాండా చెక్ పోస్ట్

డోడర్న తాండా చెక్ పోస్ట్

కుంటాల %–% దౌనెల్లీ తాండా –చెక్ పోస్ట్

తానూరు %–% రెండు చెక్ –పోస్టులు:

–బెల్ తరోడ చెక్ పోస్ట్

జవుల%–%బి చెక్ పోస్ట్

బాసర %–% రెండు చెక్ పోస్టులు:బిద్రెల్లి చెక్ పోస్ట్

ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టులు

బాసర %–% గోదావరి బ్రిడ్జి చెక్ పోస్ట్

ఖానాపూర్ %–% బాదనకుర్తి చెక్ పోస్ట్

కడెం %–% పాండవపూర్ చెక్ పోస్ట్

సోన్ %–% గంజాల్ టోల్ ప్లాజా చెక్ పోస్ట్

ఎన్నికల నేపథ్యంలో చెక్ పోస్టుల వద్ద అదనపు పోలీసు సిబ్బందిని నియమించినట్టు ఎస్పీ తెలిపారు. 24 గంటలు, షిఫ్ట్‌ల వారీగా వాహనాలు, వ్యక్తులను క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ, అక్రమంగా తరలించే నగదు, మద్యం, ఆయుధాలు మరియు ఇతర ప్రలోభకర వస్తువులను అడ్డుకునేందుకు ప్రత్యేక బృందాలు మోహరించారని పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో ఎలాంటి అనుచిత చర్యలకు తావివ్వకుండా పర్యవేక్షణను బలోపేతం చేసినట్టు, అలాగే గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక పర్యటనలు, రాత్రి గస్తీలు పెంచినట్టు ఎస్పీ వెల్లడించారు.ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా సాగేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని, ఏవైనా అనుమానాస్పద కదలికలు కనిపించిన వెంటనే సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# తల్లిదండ్రుల ఆశయ సాధనలో విద్యార్థులు ముందు ఉండాలి



## - ఆర్టీసీ డిప్యూటీ మేనేజర్ పి. శ్రీనివాసరావు

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి నవంబర్ 27(నిజం చెపుతాం)ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు నిరంతరం విద్యా అధ్యయనం చేసి తల్లిదండ్రుల ఆశయ సాధనలో విద్యార్థులు ముందు ఉండాలి ఆర్టీసీ డిప్యూటీ మేనేజర్ పి. శ్రీనివాసరావు అన్నారు..గురువారం నాడు జడ్పిహెచ్ఎస్ నారాయణ ఖేడ్ పాఠశాలలోని విద్యార్థులకు యుఎస్ లో ఉన్న తమ కూతురు బిందు సాహితి సంతోష్ ల సహకారంతో 80 మంది విద్యార్థులు నోటు పుస్తకాలు మరియు పెన్నులు ఇతర విద్యాసామగ్రిని పంపిణీ చేశారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద బడుగు బలహీన వర్గ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు సాంకేతిక విద్యను అందిస్తే ఉత్తమ ఫలితాలను సాధించవచ్చు అన్నారు . తాను కూడా ఒక మారుమూల ప్రభుత్వ పాఠశాలలో చదివానని ప్రస్తుతం ఆర్టీసీ డిపో దీప్తి మేనేజర్ గా పనిచేస్తున్నానని తన పిల్లలను కూడా ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్ది విదేశాలలో ఉంటున్నారని అన్నారు . రాబోవు రోజులో ప్రతి విద్యార్థి కూడా తమలక్ష్య సాధన కోసం నిరంతరం చదవాలని వారు కోరారు... ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మన్మధ కిషోర్, కుటుంబ సభ్యులు ఝాన్సీ లక్ష్మి , ఉపాధ్యాయులు యాదగిరి, హమీద్, చంద్రశేఖర ఆచార్య ఆర్టీసీ సిబ్బంది భాస్కర్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు..



# నిజాంసాగర్ ప్రాజెక్టును సందర్శించిన కవిత

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం చెప్పుతాం నవంబర్ 27 నిజాంసాగర్ ప్రాజెక్టు లో పుడుకుపోయిన పూడికను తీసివేసి సాగు భూములకు నిరందించే విధంగా చూడాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. గురువారం ఆమె నిజాంసాగర్ మండలం లోని నాగమడుగు ఎత్తి పోతల పథకం, నిజాంసాగర్ ప్రాజెక్టు లను సందర్శించారు. నాగమడుగు ద్వార 30 వేల ఎకరాల కు సాగు నిరందించే లక్ష్యంతో ప్రారంభించిన పనులకు గాను అవసరమైన నిధులను ఒకేసారి విడుదల చెయ్యకుండా కలపాయన చేస్తుందని ప్రభుత్వ తీరుపై మండి పడ్డారు.నాగమడుగు ఎత్తి పోతల పథకం ప్లాన్ 40 వేల ఎకరాల కు నీళ్ళు అందించాలనే అందుకోసం దాదాపు 3 వందల ఎకరాలకు పైగా భూ సేకరణ అవసరం ఉందని నీటి పారుదల శాఖ అధికారులు ప్రతిపాదన లు సిద్ధం చేశారని ప్రాజెక్ట్ లో భూములు కోల్పోతున్న రైతులందరూ చిన్న, సన్న రైతులు మాత్రమే ఉన్నారని ప్రభుత్వం దీనిపై స్పందించి భూములు కోల్పోతున్న రైతులకు వేరే చోట భూములు, లేదా ఎకరానికి 50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఒక మంచి లక్ష్యం తో మొదలు పెట్టిన ప్రాజెక్ట్ పనులకు ఒకేసారి నిధులు కేటాయించి త్వరగ పనులు పూర్తి చేసేలా చూడాలి కాని అలాంటి గాలికి వదిలేసి అరకొరగా నిధులు మంజూరు చేస్తూ పనులలో జాప్యం చేయడం సరైంది కాదని అన్నారు. రైతుల సమస్యలు తెలుసుకునేందుకు గాను తను ఈ ప్రాజెక్ట్ కు రావడం జరిగిందని ఇప్పుడైనా రైతుల ఇబ్బందులు తెలుసుకునేందుకు జిల్లా కలెక్టర్ ఈ ప్రాజెక్టు ను సందర్శించాలని అప్పుడే ఇక్కడి రైతుల అవస్థలు తెలుస్తాయని పేర్కొన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టు ను సందర్శించి న అనంతరం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. నిజాంసాగర్ ప్రాజెక్టు జుక్కల్ నియోజకవర్గం లో నిర్మించి నప్పటికీ జుక్కల్ నియోజకవర్గ రైతులకు ఏమాత్రం లాభం లేకుండ పోయిందని అన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టు ద్వార 3 లక్షల ఎకరాలకు సాగు నీరు అందాల్సి ఉండగా ప్రాజెక్టులో పూడిక పెరిగిపోవడంతో కేవలం 1 లక్ష ఎకరాలకు మాత్రమే సాగు నిరందుతుందని అన్నారు. నిజాంసాగర్ అంటేనే తెలంగాణ రాష్ట్రానికి వారసత్వ సంపద అని ఈ ప్రాజెక్ట్ 1923 లో కట్టినటువంటి ప్రాజెక్ట్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుందని అన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వార బాన్సువాడ నియోజకవర్గానికి 60 వేల ఎకరాలకు సాగు నిరందిస్తున్న ప్రాజెక్ట్ అని గుర్తు చేశారు. ప్రాజెక్ట్ నిర్మాణ ప్రారంభదశలో 3 లక్షల ఎకరాలకు సాగు నిరందించాలనే లక్ష్యం తో మంచి డిజైన్ తో నిర్మించినప్పటికీ 1972 లో ప్రాజెక్ట్ పుడుకుపోయిందని అప్పుడే కొంత వరకు మరమత్తు చెయ్యడం జరిగిందని అన్నారు. ప్రాజెక్ట్ పూడిక తీసిన తర్వాత 30 టి ఎం సి లు ఉండగా తర్వాత 11 టి ఎం సి లు, అటు తర్వాత మరమత్తు చేసిన తర్వాత 17 టి ఎం సి లకు చేరిందనిఅప్పటికి ఇప్పటికి మట్టి చాల పేరుకుపోవడం ద్వారచాల తగ్గిపోయిందని ప్రాజెక్ట్ స్థాయి తగ్గిపోవడం ద్వార వర్షం పడితే వచ్చిన నీటిని వచ్చినట్లే వదిలెయ్యడం జరుగుతుందని అన్నారు. ప్రాజెక్ట్ లో నీటిని స్టోర్ చేసేందుకు వీలు లేకుండా పోయిందని ఇంత మంచి ప్రాజెక్ట్ ఈ ప్రాజెక్ట్ లో కెపాసిటీ పెంచించే దీని కింద గుత్ప, అలీ సాగర్ లకు సాగు నిరందించే అవకాశం ఉందని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులకు చేపడుతున్న బ్రిజింగ్ ముందుగా తెలంగాణ లో నిజాంసాగర్ ప్రాజెక్టు కు చెయ్యాలని అన్నారు. తద్వార ఈ ప్రాజెక్ట్ ఆయకట్టు కింద 3 లక్షల ఎకరాలకు నీరు అందుతుందని పేర్కొన్నారు. ప్రాజెక్ట్ మట్టిని తీసి వ్యాపారంగా కాకుండా రైతులకు ఇవ్వాలని మట్టి పుడుకుపోవడం ద్వార మొన్న కురిసిన వర్షాల కారణంగా ప్రాజెక్ట్ బ్యాక్ ప్రాంతాలైన భూముల్లో , గ్రామాల్లో నీరు చేరి గ్రామాలు జలదిగ్బంధమైనవాని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వనికి సాధ్యమవు తుందో లేదో చూస్తూ గ్రామాలకు బలోపేతం చెయ్యాలని అన్నారు. ఎవరికైతే పంటనస్తపరిహం జరిగిందో ఆ రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.



# నర్సరీ కంపోస్ట్ యార్డును పరిశీలించిన పురపాలక సంఘం కమిషనర్



నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 27 ( నిజం చెపుతాం)నారాయణ పేట పట్టణంలోని నర్సరీని, కంపోస్ట్ యార్డ్ ను బుధవారం మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య పరిశీలించారు. తడి చెత్త నుండి తయారయ్యే ఎరువును పరిశీలించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రత, పచ్చదనం కోసం కృషి చేయాలని అన్నారు. పట్టణం నర్సరీ లోని మొక్కలకు సమయానికి నీరు పోసి పిచ్చి మొక్కలను తొలగించి పరిశుభ్రతను పాటించాలని సిబ్బందికి ఆదేశించారు.అలాగే తడి చెత్త నుండి ఎరువు తయారీ ప్రక్రియను మరింత మెరుగుపరచాలని ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణలో నర్సరీ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ భరత్, సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో మీడియా సెంటర్ ప్రారంభం







నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 27 ( నిజం చెపుతాం)ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం నారాయణ పేట జిల్లా కలెక్టరేట్ లో మీడియా సెంటర్ ను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో కలసి ఎస్పీ డాక్టర్ వినీత్ ప్రారంభించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు లో భాగంగా మీడియా సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల పత్రికా ప్రకటనలు, సోషల్ మీడియా ప్రచారం పై మీడియా సెంటర్ ద్వారా నిఘా పెట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ డీ సీ రాజేందర్ గౌడ్, డీపీఆర్వో రషీద్, బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, డీపీఆర్ వో కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేట నూతన ఎస్.ఈ.గా నవీన్ కుమార్.



నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 27 ( నిజం చెపుతాం) నారాయణపేట నూతన సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎస్.ఈ. గా నవీన్ కుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా విద్యుత్ శాఖ అధికారులు , 1104 యూనియన్ తరపున సర్కిల్, డివిజన్ నాయకులు మొగులప్ప, శ్రీధర్ రెడ్డి లో ఆద్వర్యంలో నూతన ఎస్.ఈ. నవీన్ కుమార్ కు శాలువా, పూలమాల తో సన్మానించారు. ఉమ్మడి జిల్లా పరిధిలో డి.ఈ.గా ఇక్కడ పని చేసిన సందర్భాన్ని గుర్తు చేశారు . జిల్లా లో అన్ని విభాగాల్లో ఉన్న సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి ఈ జిల్లా కు మంచి పేరు తీసుకురావాలని ఎస్.ఈ. నవీన్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో డి.ఈ. నర్సింహ రావు, డిఈటి. జితేందర్, ఏ.డి. సుధా రాణి, మహబూబ్ నగర్ ఏ.డి. చంద్రశేఖర్, జడ్చర్ల నవీన్ కుమార్, ఏఈ. వెంకట్ నారాయణ, ఏఈటి వెంకట్రామారెడ్డిలు పాల్గొన్నారు. నూతన ఎస్.ఈ. సన్మానించిన జిల్లా అధ్యక్షుడు పోలెమోని కృష్ణ ::జిల్లా కాంట్రాక్టర్ జిల్లా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పోలెమోని కృష్ణ, కతాల్ అహమ్మద్, మోనోద్దీన్, తిప్రాస్ పల్లి కృష్ణ, అశోక్ గౌడ్ లు శాలువా పూలమాల తో సన్మానించారు.

# రైతు లేనిదే రాజ్యం లేదు

## - హుజూర్ నగర్ సి ఐ చరమంద రాజు

హుజూర్ నగర్ నవంబర్ 27 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమంద రాజు చేతుల మీదుగా నూతన ట్రాక్టర్ స్వీకరించారు మఠంపల్లి కి చెందిన రైతులుఈ సందర్భంగా సీఐచరమంద రాజు మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో అన్ని మారిన అందరూ మారినా రైతు మారలేదురైతు లేనిదే రాజ్యం లేదు అని దేశం లో ప్రతి ఒక్కరూ రైతుకు అండగా ఉండాలని తెలిపారు ట్రాక్టర్ కొనుగోలు చేసిన రైతులకు శుభాకాంక్షలు తెలిపి తనకు ఈ అవకాశం కల్పించిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు



## సతీ సహగమనం లాంటి సామాజిక రుగ్మతను నిర్మూలించినట్లుగానే బాల్య వివాహాలను సంపూర్ణంగా నిషేధించాల్సిన అవసరం ఎంతైనాఉంది.






**- బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది**

నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 27 ( నిజం చెపుతాం)జిల్లాలో బాల్య వివాహాలను సమూలంగా నివారించి బాల్య వివాహ రహిత జిల్లాగా నారాయణపేటను మార్చాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్ అన్నారు. గురువారం మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ - జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన సమావేశానికి అదనపు కలెక్టర్ అధ్యక్షత వహించి మాట్లాడారు. జిల్లాలో ప్రతి ఏటా 50 నుంచి 60 దాకా బాల్య వివాహాలను మహిళా శిశు సంక్షేమ శాఖ నేతృత్వంలో అరికట్టడం జరుగుతోందని తెలిపారు. ఇంకా పూర్తి స్థాయిలో వాటిని నివారించాల్సిన అవసరం ఉందని, ప్రతి ఒక్కరూ బాల్య వివాహాలను అరికట్టడం ఒక సామాజిక బాధ్యతగా తీసుకోవాలని ఆయన సూచించారు. బాలికలు తమ స్నేహితురాలలో తల్లిదండ్రుల ఒత్తిడితో ఎవరైనా పెళ్లి చేసుకుంటున్నట్లు తెలిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని, అలాగే చుట్టు పక్కన పరిసరాలలో, లేదా ఎవరైనా తెలిసిన వాళ్లలో అలాంటి వివాహం జరుగుతున్నా సమాచారం ఇవ్వాలని, అలా సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎవరూ భయ పడవద్దని అదనపు కలెక్టర్ ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. స ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి శెట్టి వెంకటేష్, డిపిఆర్ఓ రషీద్, డిసిపివో కరిష్మా, సీనియర్ అసిస్టెంట్ విద్యా ప్రకాష్, ఈ ఓ శ్రీలత, మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ నరసింహులు, సఖి కేంద్ర అడ్మిన్ క్రాంతి రేఖ, జెండర్ స్పెషలిస్ట్ నర్సింహులు, ఎఫ్ ఆర్ వో సాయి, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది లక్ష్మీకాంత్, వెంకట్, గణేష్, నరేష్, సూపర్ వైజర్లు , కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రజెండా ముద్దుబిడ్డ ఆవులు సైదులు

**- సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు నాగారపు పాండు**



హుజూర్నగర్ మండలం నవంబర్ 27 నిజం చెపుతాం న్యూస్ రూరల్ హుజూర్నగర్ మండలం బూరుగడ్డ గ్రామములో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి మండల కమిటీ సభ్యుడు ఎర్రజెండా ముద్దుబిడ్డ కామ్రేడ్ ఆవుల సైదులు అంతిమయాత్రలో ముఖ్య అతిథిలుగా సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు నాగరపు పాండు పాల్గొని వారి భౌతిక కాయానికి పూలమాలవేసి జోహార్లు అర్పిస్తూ ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుండి ఎర్రజెండా పట్టి పేదల పక్షాన పోరాడుతూ వ్యవసాయ కార్మికులకు రైతన్న సమస్యలు పై నిరంతరం పోరాటం చేసినటువంటి నాయకుడు సైదులు అని అన్నారు ప్రజా సమస్యల పరిష్కారానికి కావాలంటే ఎర్రజెండా తప్ప మరొకటి కాదని నమ్మిన కామ్రేడ్ సైదులు వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ ఎర్రజెండా ప్రక్షాళన ప్రజా సమస్యల పోరాటం చేయాలని పిలుపునిచ్చారు ఆయన అకాల మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు అనిఅన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్ రెడ్డి దుర్గి బ్రహ్మం మండల కార్యదర్శి పోసన బోయిన హుస్సేన్ మండల కమిటీ సభ్యులు మీగడ రాములు తంగెళ్ల వెంకట చంద్ర తండాల భిక్షం సిద్ధల వెంకటయ్య వెల్లంచెట్టి వీరస్వామి అన్నపురెడ్డి వెంకటరెడ్డి తంగేళ్ల గోపిరాజు వెంకటనారాయణ మేగడ నిలమ్మ తదితరులు పాల్గొన్నారు

# సూర్యాపేటలో జరిగే కల్లు గీతను రణభేరి బహిరంగ సభను జయప్రదం చేయండి



హుజూర్నగర్ మండలం 27 నిజం చెపుతాం న్యూస్ రూరల్ హుజూర్నగర్ మండలం శ్రీనివాసపురం గ్రామంలో కల్లుగీత కార్మిక పోస్టర్ ను ఆవిష్కరించిన కల్లుగీత కార్మిక సంఘం మండల కార్యదర్శి బిందు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో కల్లు గీత కార్మికుల సంఘం రాష్ట్ర 4 వ మహాసభలను విజయవంతం చేయాలని ఆన్నారు నవంబర్ 28న సూర్యాపేటలోని కొత్త బస్టాండు భాగ్యలక్ష్మి రైస్ మిల్లు నుండి మహా ప్రదర్శన నిర్వహించి అనంతరం సూర్యపేట జిల్లా కేంద్రం లో ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్ లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు ఈ సభకు ముఖ్యఅతిథిగా కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు యం వి రమణ ప్రధాన వర్తకగా బెల్లంకొండ వెంకటేశ్వర్లు మరియు రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు నవంబర్ 29 30 తేదీలలో అంతటి విజయ్ ఫంక్షన్ హాల్ లో ప్రతినిధుల సభ నిర్వహిస్తున్నామన్నారు ఈ సభకు రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేయబడిన వెయ్యి మంది కల్లు గీత కార్మికుల సంఘ ప్రతినిధులు కార్యకర్తలు నాయకులు హాజరు అవుతారని చెప్పారు ఈ రెండు రోజులు పాటు జరిగే రాష్ట్ర మహాసభలను రాష్ట్రంలోకల్లు గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో బత్తిని చంద్రయ్య కుక్కడపు లచ్చయ్య ఎరుకల వీరనాగులు కుక్కడపు గోవిందు కెవి రాజు కుక్కడపు శ్రీను మొక్క నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

# సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు- జీహెచ్ఎంసీ సమన్వయ సమావేశం

శేరిలింగంపల్లి, నవంబర్ 27 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు, జీహెచ్ఎంసీ, శేరిలింగంపల్లి చార్మినార్ జోన్ల మధ్య సంయుక్త సమన్వయ సమావేశం ఈరోజు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ లో జరిగింది. ఈ సమావేశంలో సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ డా. గజరావు భూపాల్, జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి జోన్ కమిషనర్ హేమంత్ భోర డే, జాయింట్ కమిషనర్ వి. ప్రశాంతి, ప్రాజెక్ట్ ఇంజినీర్లు తదితర అధికారులు పాల్గొన్నారు. ఐటీ కారిడార్ పరిధిలో ట్రాఫిక్ సమస్య, పాదచారుల భద్రత, నీటిముంపు సమస్యలు, రోడ్ల అభివృద్ధి, సిగ్నల్ వ్యవస్థల మెరుగుదలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ప్రధాన జంక్షన్ల వద్ద అండర్‌పాసులు, ఫ్లైఓవర్లు, స్కైవాక్‌లు, ఫుట్‌పాత్‌లు నిర్మించడం, పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులను వేగవంతం చేయడం, డ్రైనేజి వ్యవస్థను బలోపేతం చేయడం వంటి అంశాలపై చర్చించారు. అలాగే పాదచారులు, ద్విచక్ర వాహనదారుల భద్రత కోసం ప్రత్యేక సర్వీస్ రోడ్లు, రక్షిత క్రాసింగ్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. రాబోయే కెఎన్ఆర్ ప్రాజెక్టుల కారణంగా ఐఐటి జంక్షన్ వద్ద ట్రాఫిక్‌పై పడే ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేయాలని అధికారులు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మాదాపూర్ ట్రాఫిక్ డిసిపి సాయి మనోహర్, మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీలు రంజన్ రతన్ కుమార్, ఏసీపీలు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు, జీహెచ్ఎంసీ అధికారులు పాల్గొన్నారు.





# పంచాయతీ ఎన్నికల్లో లౌకిక పార్టీలు కలిసిన వారితో కలిసి పోటీ చేస్తాం

**- పంచాయతీ ఎన్నికల్లో బిజెపిని ఓడించండి**
**- ఒంటరిగా పోటీ చేయాల్సి వస్తే మండలంలో 10 సర్పంచులు పోటీ చేస్తాం**
**- సిపిఎం మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ ప్రకటన**



పాలకవీడు నవంబర్ 27 నిజం చెబుతాం న్యూస్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎక్కడ కూడా బిజెపి గెలవకుండా చూడాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి విజ్ఞప్తి చేశారు మా రాష్ట్ర పార్టీ నిర్ణయం మేరకు కలిసి వచ్చే లౌకిక శక్తుల్ని కలుపుకొని పోటీ చేస్తామని తెలిపారు ఇట్టి విషయమై రేపు 30వ తారీకు సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహిస్తున్నామని అందులో తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు మతోన్మాద బిజెపిని ఓడించడమే ధ్యేయంగా పనిచేస్తామని తెలిపారు అదే సందర్భంలో లౌకిక శక్తులు కలిసి వస్తే పొత్తులకు సిద్ధమై తెలిపారు ఏది ఏమైనా ఈనెల 30వ తారీకు మండల కమిటీ సమావేశంలో తుది నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలియజేశారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి



కోదాడ, నవంబర్ 27 ( నిజం చెపుతాం ) కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోదాడ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు దంపతుల కుమారుడు కందుల గోపీచంద్ విజిత వివాహం పట్టణంలోని స్థానిక దేగ బాబు లక్ష్మి ఫంక్షన్ హాల్ నందు పచ్చని తోరణాల మధ్య అంగ రంగ వైభవంగా నిర్వహించారు ఇట్టి వివాహ వేడుకలకు కోదాడ శాసన సభ్యురాలు ఉత్తం పద్మావతి రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో టి పి సి సి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, 14 వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జి మల్లేశ్వరి కాంగ్రెస్ పార్టీ నాయకులు సామినేనిరమేష్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి కోదాడ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఇర్లా సీతారాం రెడ్డి అమీనాబాద్ కాంగ్రెస్ నాయకులు ముత్తినేని కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి కోదాడ డీఎస్పీ శ్రీనివాస రెడ్డి




కోదాడ, నవంబర్ 27 ( నిజం చెపుతాం ) సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో ఉన్న డి.ఎస్.పి కార్యాలయంలో బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యం లో %వాూ్ చీూ యా ఐ=ఖ+ూ% అనే పోస్టర్ ను కోదాడ డీఎస్పీ ఆర్.శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోదాడ డీఎస్పీ ఆర్.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. కోదాడ డివిజన్ వ్యాప్తంగా ఉన్న యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ మత్తు పదార్థాల సేవించి ఆ మత్తుతో ఎన్నో కుటుంబాలు చిత్తు అయిపోతున్నాయి అని అన్నారు. ఆ మత్తు వలన విచక్షణకు కోల్పోయి ఎన్నో నేరాలకు పాల్పడుతున్నారని ఈ నేపథ్యంలో వారి జీవితాన్ని సైతం కోల్పోతున్నారని వారన్నారు. ఈ మత్తు పదార్థాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని విజ్ఞప్తి చేశారు. కోదాడలో మత్తు పదార్థాలపై వివిధ పాఠశాలలలో అవగాహన కల్పిస్తున్న బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా విద్యార్థి సంఘాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ఇంచార్జి నల్ల. అఖిల్ పటేల్, కోదాడ ఉపాధ్యకులు హేమంత్ కృష్ణ , సెక్రటరీ స్పందన్ తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్టులు



కోదాడ, నవంబర్ 27 ( నిజం చెపుతాం ) కోదాడ సబ్ డివిజనల్ పోలీస్ అధికారిగా శ్రీనివాస్ రెడ్డి నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కోదాడ పట్టణానికి చెందిన వివిధ పత్రికల విలేకరులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు కోదాడ ప్రస్తుత డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి . గతంలో సూర్యాపేట రూరల్ సీఐగా పనిచేసి ప్రజల ఆదరాభిమానాలు పొందిన మంచి పోలీస్ అధికారిగా ఆయన పేరు తెచ్చుకున్నారు వృత్తిలో కచ్చితత్వం, సునిశిత పరిశీలనాతత్వం, మానవత్వంతో కూడిన మంచి వ్యక్తిత్వం, మంచి మిత్రునిగా మసలే స్నేహ తత్వం, అనునిత్యం డ్యూటీ కోసం శ్రమించే తత్వం డిఎస్పి శ్రీనివాస్ రెడ్డికి ఉంది.సిఐడి డిఎస్పీ గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ రెడ్డి మంగళవారం సాయంత్రం కోదాడ డిఎస్పీగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డిని కలిసినవారు నమస్తే తెలంగాణ హరి కిషన్, అక్షిత జూలూరు బసవయ్య, ప్రజా దీవెన బంక వెంకటరత్నం, నిజం చెపుతాం శివనాగు, ప్రజా దర్బార్ శ్రీనివాస్, తెలంగాణ పత్రిక సైదులు, క్రైమ్ మిర్రర్ చరణ్, పత్రిక ఫోటోగ్రాఫర్ ఎస్ శ్రీనివాసరావు, శ్రీహరి, మాతంగి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను కాపాడాలని శేరిలింగంపల్లి తహసీల్దార్ కి లిఖిత పూర్వక పిర్యాదు



శేరిలింగంపల్లి,నవంబర్ 27 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - ఖానామేట్ సర్వేనెంబర్ 41/ 12 41/13. ప్లాట్ నెంబర్ 7. 8.9 సుమారు 600 గజాల ప్రభుత్వ అసైన్డ్ ల్యాండ్. లో అక్రమంగా మూడు ఫ్లోర్లు స్లాబ్లు వేసి నిర్మిస్తున్నారు.ప్రభుత్వ భూమిలో. యదేచ్ఛగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు బిల్డర్స్ కబ్జాలు చేసి బహుళ అంతస్తులు నిర్మిస్తుంటే అటువైపు కన్నెత్తి కూడా చూడని అధికారులు. ప్రభుత్వ భూమిలో నిర్మిస్తున్నటువంటి నిర్మాణాలను ఆపి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని.. ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని శేరిలింగంపల్లి తహసిల్దార్ కి గురువారం రోజు స్థానికులు సయ్యద్ కరీం బృందం తదితరులు లిఖిత పూర్వక వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తక్షణమే పనులను ఆపకపోతే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఆందోళన కార్యక్రమం చేపడతాం అని స్థానికులు ఈ సందర్భంగా తెలియజేశారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శ


**- రంగారెడ్డి జిల్లా రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్...**



మాడ్గుల నవంబర్ 27( నిజం చెపుతాం): మండల కేంద్రానికి చెందిన పాకిళ్ళ పార్వతమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న రంగారెడ్డి జిల్లా రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు, రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ జింకల భాస్కర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి గురువారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సూదిని గోవిందరెడ్డి, మండల రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు హుస్సేన్, ఉపాధ్యక్షులు అన్నేపాక మహేష్, మండల కురుమ సంఘం అధ్యక్షుడు బీరప్ప, నాయకులు ఎమ్మే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాదులో బోర్డు తిప్పేసిన మరో ఐటీ కంపెనీ

**-రోడ్డున పడ్డ 400 మంది నిరుద్యోగులు...**



శేరిలింగంపల్లి, నవంబర్ 27 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - మాదాపూర్‌లో ఉన్న ఎన్ఎస్ఎన్ ఇన్ఫోటెక్ అనే ఒక ఐటీ కంపెనీ నిరుద్యోగులకు పెద్ద షాక్ ఇచ్చింది. కంపెనీ అకస్మాత్తుగా బోర్డు తిప్పేయటంతో పాటు.. దాని యజమాని స్వామి నాయుడు పరారవడం ఘరానా మోసంగా బయటపడింది. ఉద్యోగావకాశాలు కల్పిస్తామని.. శిక్షణ ఇస్తామని నమ్మించి, దాదాపు 400 మంది నిరుద్యోగ యువతీయువకుల దగ్గర ఈ సంస్థ భారీగా డబ్బులు వసూలు చేసింది. ఎన్ ఎస్ ఎన్ ఇన్ఫోటెక్ కంపెనీ నిర్వహకులు తమ మాటలతో సుమారు 400 మందిని నమ్మించారు. మంచి ఉద్యోగం, శిక్షణ లభిస్తుందని ఆశ చూపారు. ఈ పేరుతోనే ఒక్కొక్క వ్యక్తి నుంచి రెండు లక్షల నుంచి మూడు లక్షల రూపాయల వరకు వసూలు చేశారు. మొత్తం వసూళ్ల విలువ కోట్లలో ఉంటుందని అంచనా. డబ్బులు చెల్లించిన తర్వాత కూడా.. వారికి ఉద్యోగం రాక, శిక్షణ సరిగా అందక పోవడంతో అనుమానం పెరిగింది. ఈ క్రమంలో కంపెనీని సందర్శించిన బాధితులకు కార్యాలయం మూసి ఉన్న విషయం తెలిసింది. సంస్థ యజమాని స్వామి నాయుడు అప్పటికే కనిపించకుండా పోయాడు. ఆయన ఫోన్ స్విచ్ఛాఫ్ రావడంతో.. మోసపోయినట్లు నిర్ధారించుకున్నారు. దీంతో బాధితులు వెంటనే మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో సమిష్టిగా ఫిర్యాదు చేశారు. ఈ మోసం కేవలం మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోనే కాక.. సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయం పరిధిలోని ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ లో కూడా బాధితులు ఫిర్యాదు చేశారు. నిరుద్యోగులను లక్ష్యంగా చేసుకుని.. ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికింది. శిక్షణ పేరుతో లక్షల రూపాయలు వసూలు చేసిన ఎన్ ఎస్ ఎన్ ఇన్ఫోటెక్.. దాని యజమాని పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరారు. దాదాపు 400 మంది జీవితాలను ప్రభావితం చేసిన ఈ ఆర్థిక మోసంపై పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. పరారీలో ఉన్న స్వామి నాయుడు కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఐటీ ఉద్యోగాల పేరుతో జరుగుతున్న ఈ తరహా మోసాలపై నిరుద్యోగులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ మోసం ఘటనతో హైదరాబాద్ ఐటీ రంగంలో మరో చీకటి కోణం వెలుగులోకి వచ్చింది. స్వామి నాయుడును త్వరలో పట్టుకుని.. తమ డబ్బులు తిరిగి ఇప్పించాలని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# గోల్కొండ శ్రీ జగదాంబిక మహంకాళి (ఎల్లమ్మ) అమ్మవారి దేవాలయ హుండీ లెక్కింపు...

**- నాలుగు నెలల హుండీ లెక్కింపు లక్షా పది రూపాయలు...**
**- యూకే 20 పాండ్స్...**
**- వెండి, బంగారం ఇప్పటివరకు లెక్కలేదు ఆగ్రహం వ్యక్తం చేస్తున్న భక్తులు...**



గండిపేట్, నవంబర్ 27 (నిజం చెపుతాం): గోల్కొండ శ్రీ జగదాంబిక మహంకాళి (ఎల్లమ్మ) అమ్మవారి ఆలయ హుండీ లెక్కింపు గురువారం కొనసాగింది. ఈ హుండీ లెక్కింపులో లక్ష పది రూపాయల తోపాటు యూకే 20 పాండ్స్ హుండీ ఆదాయం ద్వారా వచ్చిందని ఆలయ కమిటీ చైర్మన్ చంటిబాబు, ఆలయ ఈవో వసంత తెలిపారు. గత నాలుగు నెలల హుండీ ద్వారా వచ్చిన ఆదాయం లక్ష పది రూపాయలు వచ్చాయని వారు పేర్కొన్నారు. అయితే గత కొన్ని సంవత్సరాలుగా వెండి, బంగారం లెక్కలు చూపడం లేదని స్థానిక భక్తులు ఆరోపిస్తున్నారు. ఈ హుండీ లెక్కింపులో పూజారులు సర్వేశ్ చారి, సురేష్ చారి, ఆలయ వృత్తి పని వారి సంఘం అధ్యక్షులు తంగడపల్లి శివశంకర్, సభ్యులు నవీన్, ఈశ్వర్, ప్రసాద్, నాగన్న, సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పోలో కంపెనీ

**-డైరెక్టర్ రంగారావు.**

శేరిలింగంపల్లి, నవంబర్ 27 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - జంతు వ్యాక్సిన్ల తయారీలో ప్రముఖ సంస్థ వాక్సిండో హైదరాబాద్‌లో ఆధునిక వ్యాక్సిన్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు సంస్థ ఇండియా డైరెక్టర్ రంగారావు తెలిపారు. హైదరాబాద్ హైటెక్స్‌లో జరుగుతున్న పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పోలో కంపెనీ తయారు చేస్తున్న నూతన ఉత్పత్తులను ప్రదర్శనలో ఉంచినట్లు వెల్లడించారు. 2030 నాటికి హైదరాబాద్‌ను పౌల్ట్రీ వ్యాక్సిన్ తయారీ ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేయాలన్న ధ్యేయంతో ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఆయన చెప్పారు. ఇక్కడ తయారయ్యే వ్యాక్సిన్లను దేశంతో పాటు విదేశాలకు కూడా ఎగుమతి చేయాలన్న లక్ష్యాన్ని కంపెనీ పెట్టుకున్నట్టు వివరించారు. కోళ్లకు సోకే కొత్త వ్యాధులు, వాటి నివారణ కోసం ఆధునిక పరిశోధనలు నిర్వహించి మరిన్ని నూతన వ్యాక్సిన్లను అభివృద్ధి పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పోలో కంపెనీ యనున్నట్టు ఇండియా డైరెక్టర్ రంగారావు తెలిపారు.

# బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

**- సర్పంచ్ జయలక్ష్మి రాజు...**

మాద్గుల నవంబర్ 27(నిజం చెపుతాం):మాద్గుల మండలంలోని అందుగుల గ్రామంలో పిల్లి అలివేలు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ తాజా మాజీ సర్పంచ్ జయలక్ష్మి రాజు, గ్రామానికి చెందిన యువ నాయకుడు మార్పాకుల రమేష్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి చెరో 2000 చొప్పున 4000 రూపాయలను మృతురాలి కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు రామనంపల్లి రమేష్, పోలే స్వామి, బండపల్లి రాజు, శ్రీను,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సేవకు సిద్ధమైన గణపతి వనిత రమణయ్య గౌడ్

కేశంపేట నవంబర్ 27 27(నిజం చెపుతాం)కేశంపేట మండల కేంద్రంలో కేశంపేట సర్పంచ్ అభ్యర్థిగా గురువారం నామినేషన్ దాఖలు చేసిన గండ్రతి వనిత రమణయ్య గౌడ్.. సుదీర్ఘకాలంగా జర్నలిస్టుగా పనిచేస్తూ సూర్య దినపత్రికలో కేశంపేట మండలంలో విధులు నిర్వహిస్తున్న రమణ గౌడ్ కు గ్రామంలోని సమస్యల పట్ల, ప్రజా అవసరాలు, సౌకర్యాలపై మంచి అవగాహన ఉంది. కేశంపేట గ్రామ ప్రజలకు తమ వంతుగా సేవ సేవ చేయాలనే భావంతో , మంచి ఆలోచనతో కేశంపేట గ్రామ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా తన సతీమణి వనితరమణయ్య గౌడ్ ను బరిలో దింపారు. జర్నలిస్టుల తరఫున వారికి ఆల్ ది బెస్ట్ చెబుతూ విజయం సాధించాలని కోరుకుంటున్నాం.



# ఖో ఖో పోటీల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

నిజం న్యూస్ నవంబరు27 (వైరా నియోజకవర్గ రిపోర్టర్ రాము)ఏన్కూరు..... జిల్లాస్థాయి కల్లూరులో జరిగిన ఎస్ జి యఫ్ క్రీడా పోటీల్లో ఏన్కూరు గురుకుల విద్యార్థులు అత్యంత ప్రతిభ చాటారు. ఖో ఖో విభాగంలో వి సాత్విక్, ఎం హెమచరణ్, షణ్ముఖ నాయక్, లేసాక్షి నందన్ 4గురు విద్యార్థులు వికారాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను గురువారం ప్రిన్సిపాల్ వేముల రాజు, ఏటిపి శ్రీనివాస్, డిప్యూటీ వార్డెన్ జమున రాణి,అంజద్ పాషా, పిఈటి వీర, పిడి సునీల్, ఉపాధ్యాయులు లక్ష్మి, సునీల్, విశ్వేశ్వరరావు, రజిని, విజయ కుమారి, కుటుంబరావు, శ్రీనివాస్ రెడ్డి, రవికుమార్, శివకుమార్, సతీష్, నరసింహారావు లు అభినందించారు.




# ఘనంగా రాజ్యాంగ అమోద దినోత్సవ వేడుకలు





శేరిలింగంపల్లి, నవంబర్ 27 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - గోపినగర్ జన చైతన్య ఎస్ సి / ఎస్ టీ వెల్ఫేర్ అసోసియేషన్, ఆధ్వర్యంలో రాజ్యాంగ అమోద దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు కార్యక్రమంలో పాల్గొన హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ ప్రెసిడెంట్ బజారుఘాట్ రమేష్. రాజ్యాంగ అమోద దినోత్సవాన్ని పురస్కరించుకొని గోపినగర్ జన చైతన్య ఎస్ సి/ ఎస్ టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి సభ్యులు నివాళులు అర్పించారు.కార్యక్రమంలో సుమారు 30 మంది సభ్యులు పాల్గొని తమ సామాజిక బాధ్యతను ప్రతిబింబించారు. రాజ్యాంగ దినోత్సవం ప్రాధాన్యాన్ని గుర్తుచేస్తూ నిర్వహించిన ఈ వేడుకలో పాల్గొన్న సభ్యులు, రాజ్యాంగం ప్రతిపాదించే సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి ముఖ్య మూల సూత్రాల విలువలను వివరించారు. సమాజంలో రాజ్యాంగ భావాలను విస్తృతంగా వ్యాప్తి చేయడం అత్యవసరమని వారు అభిప్రాయపడ్డారు. నిర్వాహకులు మాట్లాడుతూ, రాజ్యాంగ విలువల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, అలాంటి అవగాహన కార్యక్రమాలు సమాజ మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడంలో శ్రమించిన సంఘ సభ్యులను నిర్వాహకులు అభినందించారు. ఈ వేడుక నిర్వహణలో కీలక పాత్ర పోషించిన రమేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, గోపినగర్ జన చైతన్య ఎస్ సి / ఎస్ టీ వెల్ఫేర్ అసోసియేషన్ భవిష్యత్తులో మరిన్ని సామాజిక చైతన్య కార్యక్రమాలు చేపట్టే విధంగా కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.

# శేరిలింగంపల్లి ఆదర్శ నగర్ లో కౌమ్మిటైహల్ ప్రారంభం -రాగం నాగేంద్ర యాదవ్.

శేరిలింగంపల్లి, నవంబర్ 27 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శ్ నగర్ కాలనీ లో రూ. 5,00,000/- ఐదు లక్షల రూపాయల అంచనా వ్యయం తో ఎమ్మెల్యే (సీడీపీ ఫండ్స్ ) నిధులు మరియు కాలనీ అసోసియేషన్, కాలనీ వాసులు, దాతల సహాయం తో మొత్తం 6, 50,000/- మొత్తం ఆరు లక్షల యాభై వేల రూపాయలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు ను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పి ఏ సి చైర్మన్ అరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూహఆదర్శ్ నగర్ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు ఎమ్మెల్యేహసీడీపీహఫండ్స్ 5 ,00 ,000/- ఐదు లక్షల రూపాయలను ఎమ్మెల్యే (సీడీపీ ఫండ్స్ ) నుండి 5 లక్షల రూపాయలు మంజూరి చేయడం జరిగినది అని భవనంను త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టిహఈ రోజు అందుబాటులోకి తీసుకురావడం చాలా సంతోషకరమైన విషయం అని ,కమ్యూనిటీ హాల్ ను కాలనీ సంక్షేమం ,అభివృద్ధి కోసం చక్కగా సద్వినియోగం చేసుకోవాలని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు. అదేవిధంగా కమ్యూనిటీ హాల్ లో సమావేశాలు, సభలు, చిన్న చిన్న ఫంక్షన్ లు , జన్మదిన వేడుకలు నిర్వహించుకునేందుకు వీలుగా భవనం నిర్మించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.హకాలనీ అభివృద్ధికి విశేషంగాహకృషి చేస్తానని ,మరిన్ని నిధులు కేటాయించడానికి సిద్ధం అని ,ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి వచ్చిన పరిష్కరిస్తానని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఈ రోజు ప్రారంభించుకోవడం చాలా సంతోషకరంగా ఉంది అని దీనికి సహకరించిన పి ఏ సి చైర్మన్ గాంధీ కి మరియు కార్పొరేటర్ రాగం నాగేందర్ కుహప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని ,అదేవిధంగాపి ఏ సి చైర్మన్ గాంధీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారనిహకాలనీ వాసులు కొనియాడారు . ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రామ స్వామి యాదవ్, డివిజన్ జనరల్ సెక్రటరీ రవీందర్ గౌడ్, సీనియర్ నాయకులు రమణ మూర్తి, ఆదర్శ్ నగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ జి వి రావు, జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ గౌడ్, జాయింట్ సెక్రటరీ మోహన రావు, కే బాలన్న, ఆర్గనైజషన్ సెక్రటరీ లక్ష్మి నాయుడు, జాయింట్ ఆర్గనైజషన్ సెక్రటరీ సత్యనారాయణ ట్రెజరర్ శిద్దేశ్వర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ వర్గీస్, నాగేశ్వర్ రావు, ప్రసాద్, రామకృష్ణ, శ్రీనివాస్ రావు, విజేందర్ రెడ్డి, మహేష్, బాపిరాజు, మూర్తి, వరప్రసాద్, రజినీకాంత్ స్థానికవాసులు సుభాష్, రమేష్, సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# రసవత్తరంగా రాజకీయం

**- గెలుపు గుర్రాల ఎంపికకై కసరత్తులు**
**-కాంగ్రెస్ లో కుంపట్లు..**
**-బిఆర్ఎస్ లో బతిమిలాటలు..**
**- కమలంలో అంతః కలహాలు..**
**-ఇంకా పొత్తుల్లో కలసిరాని కమ్యూనిస్టులు..**
**- ఇదీ స్థానిక ఎన్నికల ప్రస్తుత పరిస్థితి**




చర్ల నవంబర్ 27(నిజంచెపుతాం) పంచాయతీ ఎన్నికలకు నగరా మోగడంతో పార్టీలలో కుమ్ములాట మొదలైంది. ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ ప్రక్రియ మొదలుకావడంతో గెలుపు గుర్రాల కోసం వివిధ పార్టీల నాయకులు సర్పంచ్. వార్డు మెంబర్ల అభ్యర్థుల కోసం కసరత్తు మొదలుపెట్టారు అధికార కాంగ్రెస్ పార్టీ కుమ్ములాట మొదలైంది. కాంగ్రెస్ పార్టీలో గతం నుండి పనిచేసే నాయకులు.టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వలస నాయకులకు,ముందునుండి కాంగ్రెస్ పార్టీ లో ఉన్న వారికీ అంతర్యుద్ధం మొదలైందని చెప్పవచ్చు. ఇసుక ర్యాంపులు ఉన్న పంచాయితీలు మాకు కేటాయించాలని టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి వచ్చిన వలస నాయకులు అడగడంతో ఇంతకాలంగా పార్టీని నమ్ముకున్న వారు మా పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు.గోదావరి పరివాహక ప్రాంతంలో ఇసుక రీచ్ లు ఉన్న ప్రతీ పంచాయతీలో సర్పంచ్ అభ్యర్థిగా తాము సూచించిన అభ్యర్థులనే పోటీకి నిలబెట్టాలని కొత్తగా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న నాయకులు పట్టుబడుతుండగా సీనియర్ నాయకులు ససేమిరా కుదరదు అనడంతో సర్పంచ్ అభ్యర్థుల ఎంపిక ప్రహసనంగా మారింది.

**బిఆర్ఎస్ పార్టీలో బతిమలాటలు....**

టిఆర్ఎస్ పార్టీలో సర్పంచుల అభ్యర్థుల కోసంబుజ్జగింపులు మొదలయ్యాయి. సర్పంచ్ అభ్యర్థులు ముందుకు రాకపోవడంతో అభ్యర్థులను బతిమిలాడాల్సిన పరిస్థితి ఏర్పడింది. మేజర్ గ్రామపంచాయతీ చర్పంచ్ పదవికి పోటీ చేయడానికి టిఆర్ఎస్ మండల నాయకత్వం విరస్ టిఆర్ఎస్ మండల నాయకత్వం బిఆర్ఎస్ మండల నాయకత్వం అభ్యర్థులను వెతుకొనే పరిస్థితి ఏర్పడింది. అభ్యర్థి ముందుకు వచ్చిన ఎన్నికలకు అయ్యే ఖర్చుకు బయపడి జంకుతున్నారు బిఆర్ఎస్ పార్టీలో నిన్న మొన్నటిదాకా కలిసి ఉన్న నాయకులు ఎన్నికలవేళ మరోనిన్న మొన్నటిదాకా కలిసి ఉన్న నాయకులు ఎన్నికలవేళ వర్గంగా ఏర్పడి. కార్యాలయం ఏర్పాటు చేసు పోవడం జరిగింది. దీంతో కాంగ్రెస్ పార్టీకి కొంత ఓటింగ్ శాతం పెరిగే అవకాశాలు ఉన్నట్లు రాజకీయ వర్గాలు చెపుతున్నారు.

**కమలంలో అంతఃకలహం...**

బిజెపిలో నాయకుల మధ్య సయోధ్య లేకపోవడంతో స్థానిక ఎన్నికల అభ్యర్థులను ఎంపిక చేయడంలో ఆ పార్టీ వెనుకంజలో ఉంది.ఔత్సాహికులు కూడా ఖర్చుకు భయపడి వెనుకాడుతున్నారు. బలమైన కేడర్ లేకపోవడంతో గెలుస్తామో లేదోననే సంశయంతో ఎవరూ పోటీ చేయడానికి ముందురాని పరిస్థితి నెలకొంది.

**పొత్తులకు కలిసిరాని కమ్యూనిస్టులు..**

పంచాయతీ ఎన్నికల నగరా మోగడంతో ఆయా పార్టీలు గెలుపు గుర్రాల కోసం వేట మొదలైంది. 27వ తేదీన సర్పంచ్ వార్డు మెంబర్ల నామినేషన్లువేయల్చి ఉండగా పొత్తుల్లో కమ్యూనిస్టులు మిగతా పార్టీలకు కలిసి రాలేదు. ఎన్నికల్లో. సిపిఐ సిపిఎం పార్టీలు ఎవరికి వారే పోటీ చేసే ఆలోచన ఉందా లేక వేరే పార్టీల తో పొత్తులు కుదుర్చుకునే ఆలోచన వుందా అనే ప్రశ్న తలెత్తుతుంది.ఏ పార్టీ నుండి ఎవరు పోటీ చేస్తారో ఫైనల్గా తెలవాలంటే 30వ తారీకు వరకు ఆగాల్సిందే తారీకు వరకు ఆగాల్సిందే.

# సర్పంచ్ బరిలో బిజెపి అభ్యర్థులను ఆదరించండి


**- బిజెపి ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్**

తిరుమలాయపాలెం నవంబర్ 27 నిజం చెబుతాం న్యూస్,,తిరుమలాయపాలెం మండలంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల గ్రామపంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని బిజెపి నాయకత్వం సమావేశం నిర్వహించింది ఈ సమావేశంలో మండల వ్యాప్తంగా పార్టీ కార్యకర్తలను బలోపేతం చేయడానికి ప్రతి గ్రామపంచాయతీ లో అభ్యర్థులు ఎంపిక ఎన్నికల వ్యూహం ఇవ్వండి అంశాలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రయోజనాలను గ్రామస్థాయి ప్రజలకు చేరవేయడం తెలిపారు. ఎన్నికల్లో పార్టీ ప్రతిష్ట నిలబెట్టేందుకు కార్యకర్తలు సమానం ఎంతో పనిచేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు. త్వరలో జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికల తిరుమల పాలెం మండలం రాజకీయంగా పరంగా మరింత కదలికలను చూడబోతుంది మండలంలోని 40 కి పైగా గ్రామాల్లో స్థానిక నాయకులు పార్టీ కార్యకర్తలను అభ్యర్థులుగా రంగంలోకి రావాలని నిశ్శబ్దంగా తమ బలాలను అంచనా వేస్తున్నారు. ప్రతి గ్రామం లో ఎన్నికల వాతావరణం వేరేలా కనిపిస్తున్నప్పటికీ మొత్తం మండల రాజకీయ దృశ్యపటాన్ని పరిశీలిస్తే ఆసక్తికర సమీకరణాలు కనిపిస్తున్నాయి.



గ్రామస్థాయి ఎన్నికల్లో వ్యక్తిత్వం కుటుంబం ప్రభావం స్థానిక సేవ కార్యక్రమాలు కీలకపాత్ర పోషిస్తాయి. అయితే ఈసారి రాష్ట్ర జాతీయ రాజకీయ పర్యావరణం కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది తిరుమలాయపాలెం మండలంలో బిజెపి కాంగ్రెస్ టీఆర్ఎస్ వంటి ప్రధాన పార్టీల బలబలాలు ఎన్నికల్లో తలనుంది. బిజెపి గ్రామస్థాయిలో కదలికలు మండలం లో బిజెపి కార్యచరణ ఇటీవల ఘనంగా పెరిగినట్లు పార్టీ కార్యకర్త వర్గాలు భావిస్తున్నాయి. గ్రామాల్లో బూతు కమిటీల మళ్లీ చైతన్యం యువకుల్లో పార్టీ కార్యం కళాపాల విస్తరణ కేంద్ర పథకం పై అవగాహన కార్యక్రమాలు గ్రామాల్లో చర్చలు సమావేశాల ద్వారా బలం పెంపు. ఈ నేపథ్యంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్ కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు గ్రామస్థాయిలో అభ్యర్థుల ఎంపిక స్థానిక నాయకులతో సమన్వయ కార్యకర్తల సమావేశాలు వంటి కదలికలు వేగం పొందుకున్నాయని రాజకీయ పరిశీకులు భావిస్తున్నారు. గ్రామంలో గ్రామం భిన్నంబిబిబి రాజకీయ సంకేతాలు.%ొ% తిరుమలాయపాలెం మండలంలో ప్రతి గ్రామం తనదైన రాజకీయ ధోరణిలో ఉంది కొన్ని గ్రామాల్లో గత ఎన్నికల్లో విజయం సాధించిన నాయకుల ప్రజా అభిప్రాయం ఎలా ఉన్నది అన్నది కీలకంగా మారింది మరికొన్ని గ్రామాల్లో కొత్త నాయకులు ఉన్నట్లు కనిపిస్తుంది. పాత నాయకులకు అనుభవం వర్సెస్ యువ నాయకుల ఆకాంక్షలు. చాలా గ్రామాల్లో యువత ముందుకు రావడానికి ఆసక్తి చూస్తున్న పాత నాయకులు ఆధిపత్యం కొన్ని గ్రామాల్లో కొనసాగుతుంది. సేవా కార్యక్రమాలు అభివృద్ధి వాగ్దానాలు ఎన్నికల్లో ముందు రోడ్లు నీటి సమస్యలు చెరువులు అభివృద్ధి వంటి అంశాలు మళ్లీ కేంద్ర బిందువుగా మారాయి చాలా గ్రామాల్లో స్థానిక సముదాయాల నిర్ణయం ఎన్నికల్లో కీలక పాత్ర పోషించబోతుంది.మొత్తం మీద తిరుమలయపాలెం మండలంలో రాబోయే రోజుల్లో పూర్తిగా ఎన్నికల రంగు పులుపుగా పోతుంది బిజెపి పార్టీ గ్రామస్థాయి రాజకీయంగా పెరుగుతుంది పార్టీలు తమ శక్తి ప్రదర్శన సిద్ధమవుతుండగా గ్రామాల్లో అభ్యర్థుల కదలికలు ఎన్నికల వేడి మరింత వేగం పెంచేలా కనిపిస్తున్నాయి

# భారీ వృక్షం నరికిన వారికి.. జరిమానా




చర్ల నవంబర్ 27 (నిజం చెపుతాం) భారీ వృక్షాన్ని రాత్రికి రాత్రే మాయం చేశారు నిజం చెపుతాం దినపత్రికలో వచ్చిన కథనానికి పంచాయితీ అధికారులు స్పందించారు అంబేద్కర్ సెంటర్లోని టీ స్టాల్ పక్కన ఉన్న 15 సంవత్సరాల క్రితం నాటిన మొక్క పెద్ద వృక్షమై ప్రజలకు నీడనిస్తోంది అలాంటి చెట్టును నిర్ధాక్షణంగా రాత్రి రాత్రికే మాయం చేశారు. నిజం చెపుతాం దినపత్రికలో వచ్చిన కథనానికి మేజర్ గ్రామపంచాయతీ. ఇఓ. తోకల సురేష్ ఎట్టకేలకు స్పందించారు యజమాని ఇంటికి నోటీసు బోర్డు అంటించారు రూ చెట్టు చిగురించే వరకు నీరు పోయడం చెట్టుకు బదులు ఐదు మొక్కలు నాటే విధంగా చేయాలని ఆ ఇంటి యజమానికి సూచించారు

# మిత్ర సిమెంట్ షాప్ ప్రారంభోత్సవానికి హాజరైన పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ

తిరుమలాయపాలెం నవంబర్ 27 నిజం చెపుతాం న్యూస్,,తిరుమలాయపాలెం మండలం బీరోలు గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల నాయకులు వెన్నం సుధాకర్ రెడ్డి మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీలో ఏర్పాటు చేసినటువంటి నూతన మిత్ర సిమెంట్ షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైనా పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ అనంతరం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది శివరామకృష్ణ మాట్లాడుతూ ఈ యొక్క సిమెంట్ షాప్ ప్రజలకి తక్కువ ధరలో అందుబాటులో ఉండేలా చూడాలని ప్రజల్లో మంచి ఆదరణ వచ్చి దినదినం అభివృద్ధి చెందాలని సుధాకర్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బోడా మంగీలాల్ మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ ఆత్మ కమిటీ డైరెక్టర్ బెల్లం రాము మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్ బత్తుల రవికుమార్ సిరిగద్దె ఉపేందర్ పత్తి నాగేశ్వరరావు మాజీ మండల కో ఆప్షన్ షేక్ సైఫుద్దీన్ బాలాజీ మిరియాల విక్రమ్ రెడ్డి సోమనబోయిన మహేష్, యూత్ నాయకులు కుమార్,. షేక్ సైదా ఇస్లావత్ రవి మండల ఇంచార్జ్ గుర్రాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్ అభ్యర్థిగా మానే నామినేషన్..!

**- ప్రజలు ఆశీర్వదిస్తే పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతా - మానే రామకృష్ణ వెల్లడి**



భద్రాచలం నవంబర్ 27(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ బలపరుస్తున్న మానే రామకృష్ణ గురువారం నామినేషన్లు దాఖలు చేశారు. రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా మానే రామకృష్ణ మాట్లాడుతూ ప్రజలు తనను ఆశీర్వదిస్తే భద్రాచలం పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతానని వెల్లడించారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన భద్రాచల రామ క్షేత్రంకు మరింత ప్రాచుర్యం కల్పించేందుకు తన వంతు శాయాశక్తులా ప్రయత్నిస్తానన్నారు.పట్టణంలో ఉన్న 20 వార్డులలో రహదారుల, డ్రైన్ల సమస్యలను పరిష్కరించి వీధి వీధిలో విద్యుత్ వెలుగులను నింపుతానన్నారు. పారిశుధ్య సమస్యను పరిష్కరించి డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేసి పట్టణాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకుంటానన్నారు. ప్రజా దర్బారు నిర్వహించి, తక్షణమే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడించారు. పట్టణ బ్యూటిఫికేషన్ లో భాగంగా మరిన్ని పార్కులు ఏర్పాటు చేసి ఆహ్లాదకరవాతావరణన్నినెలకొల్పుతామన్నారు.గిరిజన,గిరిజనేతరులకు ఎటువంటి ఇబ్బందులు కలగ కుండా శాంతియుత వాతావరణంలో పట్టణాన్ని నిలిపేందుకు కృషి చేస్తానన్నారు. తాగునీటి సమస్య లేకుండా చూస్తానని, వరదల సమయంలో స్లీసులు లీక్ కాకుండా పటిష్ట చర్యలకు మాస్టర్ ప్లాన్ చేస్తామని వెల్లడించారు. విద్య, వైద్య, విద్యుత్తు సమస్యలు లేకుండా చూస్తానన్నారు. అదేవిధంగా యువతకు క్రీడ అభివృద్ధికి చేయూతనిస్తానన్నారు.నిరుద్యోగులకు గ్రంథాలయాన్ని మరింత అభివృద్ధి పరిచి వారి ఉపాధి,ఉద్యోగ అవకాశాలకు చర్యలు తీసుకుంటానన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో టెంపుల్ సిటీ అభివృద్ధికి బీజం పడిందని ఆయన గుర్తు చేశారు.

# బీసీలకు 42 % రిజర్వేషన్ కల్పించాలి. జీవో 46 ను రద్దు చేయాలి.

**- టిఆర్ఎస్(డి)పార్టీ డిమాండ్**

**- రిజర్వేషన్లు తగ్గడంపై టిఆర్ఎస్ (డి) రాష్ట్ర అధ్యక్షుడు నరాల సత్యనారాయణ ఆగ్రహం**

భద్రాచలం 27 (నిజంచెపుతాంన్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పంచాయతీ ఎన్నికలలో బీసీలకు రిజర్వేషన్లు తగ్గడం చాలా దుర్మార్గమైన చర్యఅని టిఆర్ఎస్( డి) పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు.జీవో 46 ను వెంటనే రద్దు చేయాలని, బీసీలకు 42% రిజర్వేషన్లను చట్టబద్ధంగా కల్పించే వరకు పంచాయతీ ఎన్నికలను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామని తెలియజేశారు. బీసీలకు 42% రిజర్వేషన్లు సాధించేవరకు విశ్రాంతి తీసుకోబోమన్నారు.కామారెడ్డి డిక్లరేషన్ లో పేర్కొన్నట్లు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం సరైనది కాదు అని టిఆర్ఎస్ ( డి )రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు.స్థానిక ఎన్నికల్లో బీసీల గొంతు కోసిన సీఎం రేవంత్ రెడ్డి అందుకు బాధ్యుడని ఆయన తెలియజేశారు. 42% రిజర్వేషన్లు అంటూ బీసీలను మోసగించిన సీఎంగా రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని టిఆర్ఎస్ ( డి) అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు.కులగనన పేరిట 160 కోట్లు ఖర్చు చేసిన ప్రభుత్వం బీసీల గొంతు కోసిందని ధ్వజమెత్తారు.పార్టీలతో సంబంధం లేని పంచాయతీ ఎన్నికల్లో పార్టీ పరంగా బీసీలకు ఎలా రిజర్వేషన్లు ఇస్తారని నరాల సత్యనారాయణ ప్రశ్నించారు.తెలంగాణలో బీసీలు జనాభాలో 50–56 శాతం ఉన్న, జనరల్ స్థానాల్లో బీసీ అభ్యర్థులు తక్కువే. ఇది రాజకీయ పార్టీలు బీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నాయనడానికిస్పష్టమైన నిదర్శనంకర్ణాటకలో లింగాయత్, వో క్క లిగలు.తమిళనాడులో దేవర్, వన్నియర్, గౌండర్ లాంటి బీసీ వర్గాలు, బీహార్ లో యాదవులు, కుర్మీలు జనరల్ సీట్లలోని రాజకీయాధిపత్యం సాధించారు. ఈ రాష్ట్రాల్లో బీసీలు రిజర్వేషన్ను కనీస



హామీగా మాత్రమే తీసుకొని జనరల్ సీట్లలో పోటీ చేసి గెలిచారు.ఇది చట్టసభల్లోనే కాదు,తెలంగాణలో నేటి నుంచి జరిగే స్థానిక సంస్థలు ఎన్నికలలో కూడా ఎందుకు అమలు చేయకూడదుఅని బీసీలు ఆలోచించాలి అని అని టిఆర్ఎస్ ( డి )రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారుఈ కార్యక్రమంలో స్వర్ణలత, గైని లక్ష్మీబాయి, సాగర్ నాగమణి, దీప్తి, రమాదేవి, సత్యవతి, రేణుక మౌనిక, హేమలత, ఈశ్వరమ్మ, రామమ్మ, దుర్గ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గుగులోత్.శ్రీనివాస్ నాయక్ ఎన్నిక





**- ఘన సన్మానంతో సందడి చేసిన మహబూబాబాద్ జిల్లా నాయకత్వం**

**- నూతన బాధ్యతలు తీసుకున్న గుగులోత్ శ్రీనివాస్ ను సన్మానించిన మెడికల్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ మాలోత్ రవీందర్ నాయక్ చౌకిధర్**

మహబూబాబాద్ : ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన గిరిజన జర్నలిస్టు బిడ్డ గుగులోత్. శ్రీనివాస్ నాయక్ మహబూబాబాద్ టిడబ్ల్యూజేఏ కమిటీ ఘనంగా సన్మానించింది.ఈ మేరకు గురువారం పట్టణంలోని స్థానిక కార్యక్రమంలో శాలువాలతో ప్రత్యేకంగా సన్మానం ఏర్పాటు చేశారు.సన్మానం అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో పనిచేసే జర్నలిస్టులు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ ప్రజల సమస్యలను వెలుగులోకి తెస్తూ నిస్వార్థంగా సేవ చేస్తున్నారు. వారి హక్కుల పరిరక్షణ, వృత్తి భద్రత కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఏ మహబూబాబాద్ కమిటీ అధ్యక్షుడు బానోత్.లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో గిరిజన జర్నలిస్టులకు గొంతుక లభించాలి.ఈ ఎన్నికతో గిరిజన మీడియా ప్రపంచానికి మరింత బలం చేకూరుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నూతన ఉపాధ్యక్షుడు ముందుండాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక పాత్రికేయులు, ప్రముఖులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బి.ౕశీను,జిల్లా ఉపాధ్యక్షుడు ౕపవీణ్,కోశాధికారి బాలునాయక్,జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ మోహన్,ఊకే.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సఖి మహిళా మండలి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం

**- వింత వ్యాధితో బాధపడుతున్న వికలాంగుడైన సోయం రాముడు కు సహాయం**

**- నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ**




భద్రాచలం నవంబర్ 27(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం ప్రాంతంలోని బండి రేవులో వింత వ్యాధితో బాధపడుతున్న సోయం సమ్మక్క తమ్ముడైన, వికలాంగుడైన సోయం రాముడు కుటుంబాన్ని భద్రాచలం సఖి మహిళా మండలి సోదరీమణులు కలిసి కట్టుక, ఐక్యమత్యంగా సేవా కార్యక్రమం చేయడం జరిగింది.సోయం సమ్మక్క తమ్ముడైన సోయం రాముడు మంచం మీద నుండి లేవలేని పరిస్థితిలో ఉండడాన్ని గమనించిన సఖి మహిళా మండలి సోదరీమణులు తమ ఉదారమైన మనస్తత్వాన్ని మరొకసారి ప్రపంచానికి చాటి చెప్పారు.సోయం సమ్మక్క కుటుంబానికి బియ్యము, నిత్యవసర వస్తువులు, కూరగాయలు, ఇతరత్రా సామాగ్రిని అందజేయడం జరిగింది.సోయం సమ్మక్క తన తమ్ముడు కోసం, తన తమ్ముడి బాగోగుల కోసం తన జీవితాన్ని ధారబోసిన మహిళ అందరికీ ఆదర్శం.సఖి మహిళా మండలి సోదరీమణి కుంజా రమాదేవి ఈ విషయాన్ని సఖి మహిళా మండలి సోదరీమణులందరికీ తెలియజేసి వారందరినీ ఈ సేవా కార్యక్రమానికి ఆహ్వానించడంజరిగిందిభద్రాచలం ఇంచార్జ్ యాసం.ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమం జరిగినది. భద్రాచలం సఖి మహిళా మండలి సోదరీమణులు సేవా దృక్పథంలో నెంబర్ వన్ స్థానంలో ఉంటారు అనడంలో ఎటువంటి సందేహం లేదు.భద్రాచలం సోదరీమణులు చేసిన సేవా కార్యక్రమాలు.మన తెలుగు రాష్ట్రాలకే కాదు ప్రపంచ దేశాలకు కూడా ఆదర్శంగా నిలుస్తున్నాయిభద్రాచలం సోదరీమణులు ప్రతినెల 3 నుంచి 4 సేవా కార్యక్రమాలు చేయడం మామూలు విషయం కాదు. వారు సేవ చేస్తున్న కుటుంబాలకు కావలసినటువంటి వస్తు సామాగ్రిని సమకూర్చడమే కాదు, వారి కష్టసుఖాలను తెలుసుకుంటూ మదర్ థెరిస్సా మార్గంలో నడుస్తున్న భద్రాచలం సఖి మహిళా మండలి సోదరీమణులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.ఈ కార్యక్రమంలో నేషనల్ వైస్ ప్రెసిడెంట్ యాసం.ఈశ్వరమ్మ. నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమరం సత్యవతి,నేషనల్ జాయింట్ సెక్రటరీ కుంజర మా దేవి, నేషనల్ కో కన్వీనర్ తుష్టి లక్ష్మి, నేషనల్ కమిటీ మెంబర్స్ బుక్యా హేమలత, కొమరం నిర్మల, మిరియాల నాగమణి, తోలెం సంధ్య, సఖి మహిళా మండలి సభ్యులు పోడియం దుర్గ,రంజిత,విజయశ్రీల తదితరులు పాల్గొన్నారు.